ప్రజాశక్తి

Vol. 1, no. 5

(Jul. 15, 1942)

బెజవాడ, 1942

Record no. 683

Prajāśakti

Vol. 1, no. 5

(Jul. 15, 1942)

Bejavāḍa, 1942

Record no. 683

10 పేజీలు: 0-1-6 **PRAJA SAKTI** Regd. No. M. 4486.

చందావివరాలు	
సం॥ చందా	4-0-0
అర్ధసం॥ ,,	2-0-0
విడిప్రతి	0-1-6

ప్రజాశక్తి

రాజకీయ వారపత్రిక

అడ్వర్టైజుమెంటు రేట్లు	
పూర్తిపేజి	35-0-0
అరపేజి	18-0-0
పావుపేజి	10-0-0
కాలం అంగుళం	0-12-0

సంపాదకుడు: కాట్రగడ్డ రాజగోపాలరావు. సంపాదకవర్గం: చలసాని వాసుదేవరావు, తుమ్మల వెంకటరామయ్య, కొండేపూడి లక్ష్మీనారాయణ

సంపుటి 1 | బుధవారం 15-7-42 బెజవాడ | సంచిక 5

మన రాజకీయాలు

బ్రిటిషు సామ్రాజ్యవాదులు వైస్రాయి కార్యవర్గ సభ్యుల సంఖ్య 15 కు హెచ్చించి, అందులో 10 మందిని భారతీయులను (ప్రజలకు ప్రతినిధులనుగాని వారిని) నియమించి, అదే నూటికి తొంబ్బది వంతులు జాతీయ ప్రభుత్వ మని ప్రపంచాన్ని మోసపుచ్చడానికి ప్రయత్నించారు. అదే విధంగా తమ జీవితమంతా భారత జాతీయతకు, దేశభక్తికి విరుద్ధులైన "జోహుకుం"లైనవారిని, తమ వుద్యోగులను చేర్చి, "నేషనల్ వార్‌ఫ్రంటు" అని పేరు పెట్టి భారత జాతి అంతా తమకు యుద్ధకృషిలో తోడ్పడుతూందని ప్రపంచాన్ని మోసపుచ్చ డానికి కృషి చేశారు.

కాని సామ్రాజ్యవాదుల యీ రెండు ఎత్తు గడలు విఫలమయ్యాయి. లిబరల్స్ మొదలు కొని భారత రాజకీయ పార్టీలన్నీ, పత్రికలన్నీ యిది యే విధంగానూ అభివృద్ధికాదనీ, ప్రభుత్వాధికారం యిండియా మంత్రి చేతిలోనే వుంది, భారత ప్రజా ప్రతినిధులకు అప్పజెప్పబడ నంతకాలం భారతదేశం సంతృప్తి చెందజాల దని రుజువు చేశాయి. అదేవిధంగా నేషనల్ వార్ ఫ్రంట్‌లో ప్రధాన రాజకీయ పార్టీలేవీ చేరలేదు. అందుచే అవి అదివరకే వున్న "వార్ కమిటీ"లమాదిరిగానే వుండిపోయాయి. బుట్టబొమ్మలను చక్కగా అలంకరించి, అందమైన పేరులు పెట్టినా వానిని చూచి మోజుపడే ప్రజ లుండరు. ప్రజాయుద్ధం ప్రజల చైతన్యాన్ని అట్టి దగాను తెలిసికునేటంతగా వృద్ధి చేసింది.

బ్రిటిషు ప్రజలను కూడ సామ్రాజ్యవాదులు మోసపుచ్చ లేకపోయారు. లార్డు మార్లే వంటి వాడు కూడా యుద్ధానంతర వ్యవస్థ బ్రిటను, అమెరికాల చేతగాక రష్యను, చైనా, ఇండియా, అమెరికన్, బ్రిటీషు ప్రజలచే నిర్ణయించబడు తుందని చెప్పాడు. లండను కింగ్స్‌వే హాలులో జరిగిన బహిరంగ సభలో బ్రిటిషు ప్రజా ప్రతినిధులు భారత స్వాతంత్ర్యాన్ని గుర్తించి, వెంటనే జాతీయ ప్రభుత్వ మేర్పరచాలని తీర్మానించారు. ఆ సభలో కమ్యూనిస్టు నాయకుడైన పామీ దత్తు యుద్ధ కృషిలో భారత స్వాతంత్ర్యం ఒక భాగమన్నాడు. అందుచే దానిని సంపాదించే బాధ్యతగూడ బ్రిటిషు ప్రజలదే నన్నాడు. ఫాసిస్టు వ్యతిరేకులగు కార్మిక కర్షక, జాతీయ రాజకీయ ఖైదీలను వెంటనే విడుదల చేయాలని, వారే ఫాసిజానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించ గలుగుతారనీ స్పష్ట పరచాడు.

ప్రధాన జాతీయ సంస్థ అయిన కాంగ్రెసు వర్కింగు కమిటీ వార్ధాలో సమావేశమయింది. ఆ సభకు వెళుతున్న వల్లభాయి పటేలు మహాత్ముడు ఒక మహా ఉద్యమాన్ని లేవదీయబోయే సూచన లున్నాయనీ, తాను తిరిగి రాకపోవచ్చుననీ, గుజరాత్ ప్రజలు సిద్ధముగా వుండాలనీ ప్రకటించాడు. దేశమంతటా గాంధీ మరల సత్యాగ్రహం ప్రారంభిస్తాడేమో నని, జపాన్ దుండగీడులకు ఇది సాయపడు తుందని కలవరపడింది.

వర్కింగ్ కమిటీ గ్రామాలను యుద్ధావసరాల కొరకు ఖాళీ చేయడం విషయమై ఒక తీర్మానం చేసింది. దానిలో తగిన ప్రతిఫల మివ్వకపోతేనూ, ఖాళీ చేసేవారికి కొత్తచోట్ల వృత్తులు కలుగజేసి జీవనాధారంచూపకపోతేను ప్రభుత్వ ఉత్తరువులను ఉల్లంఘించాలని ప్రజలకు సలహా యిచ్చింది. ఖాళీ చేసే ప్రజలకు సరియైన ప్రతిఫలం కొరకు, కొత్తచోట్ల సర్వ సౌకర్యాలకొరకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవలసింది. నిరంకుశాధికారులు మొదట్లో సరిగా ప్రవర్తించకపోయినా కాంగ్రెస్ ప్రజా సంస్థ నిర్మాణాత్మకమైన సూచనలతో అట్టి ప్రతి విషయంలోనూ జోక్యం కల్గించుకొని, ప్రజా బలముతో ఒత్తిడి చేస్తే ప్రభుత్వాధికారులను తప్పక వంచ గలుగుతుంది. కాంగ్రెస్ తీర్మానములోని ఉత్తరువును వుల్లంఘించాలనే సూచన నిర్మాణాత్మకమైనది కాదు. కాంగ్రెసు అవసరమైనచోట్ల ఖాళీ చేయించడానికి, ప్రజా హక్కులను రక్షించడానికి పూనుకోవాలి. అపుడు ప్రభుత్వోద్యోగులు తమకు చేతగాని పనిని ప్రజల సహకారంతో సామరస్యంగా కాంగ్రెసు చేస్తూంటే యేమీ అడ్డు తగులలేరు. యుద్ధావసరాలు నెరవేరుతాయి, ప్రజా హక్కులు రక్షింపబడుతాయి.

గాంధీజీ తేనున్న ఉద్యమాన్ని గురించిన తీర్మానంపై యింకా చర్చలు సాగుతున్నాయి. నిర్ణయం జరుగలేదు. వస్తున్న వార్తలనుబట్టి దానిపై గాంధీ, పటేలు వగైరాలకు నెహ్రూ, అజాద్, సయ్యద్ మహమ్మద్ వగైరాలకు మధ్య తీవ్రమైన భేదా లున్నాయని తెలుస్తూ వుంది. జపాన్ దుండగీడులను ఎదిరించడానికి కాంగ్రెసు సహకార సానుభూతులను తెల్పిన చైనా, రష్యాలకు పరోక్షంగానైనా దెబ్బగొట్టని విధాన గాంధీజీ పంథాకు నెహ్రూ, అజాద్‌లు అడ్డు తగలరని ఆశించడానికి అవకాశముంది.

ఈ వారంలో జరిగిన యింకో ముఖ్యమైన సంఘటన కాంగ్రెసు సంస్థనుండి రాజగోపాలాచారిగారి రాజీనామా. తమిళనాడు కాంగ్రెస్ వర్కింగు కమిటీ, కాంగ్రెస్ మంత్రివర్గాలను యేర్పరచాలనీ, పాకిస్థాన్‌ను అంగీకరించాలనీ ప్రచారం చేస్తున్నందుకు రాజాజీపై డిసిప్లినరీ చర్య తీసుకోడానికి సిద్ధపడింది: అఖిల భారత కాంగ్రెసు వర్కింగు కమిటీ ఆ విషయమై రాజాజీపై వచ్చిన కంప్లయింటుపై నిర్ణయాధికారాన్ని తమిళరాష్ట్ర కమిటీకి వదలివేసింది. రాజాజీ కాంగ్రెసులో తనకు వున్న అన్ని పదవులను ఆఖరుకు ప్రాథమిక సభ్యత్వానికికూడా రాజీనామా యిచ్చివేశాడు. తాను "కాంగ్రెసును ప్రస్తుత పంథానుంచి మార్చడానికి ప్రచారం గావించే స్వేచ్ఛకొరకే రాజీనామా యిస్తున్నా నని ప్రకటించాడు.

ఇది సరియైన మార్గమేనా? రాజాజీ అనుసరించిన పంథా అతడు కోరుతున్న ఫలితాన్ని (కాంగ్రెసులో మార్పును) కలిగిస్తుందా? అని ప్రశ్నించితే ముమ్మాటికి కాదనే చెప్పాలి. రాజాజీవంటి అనుభవశాలి కాంగ్రెసు సంస్థ లోపలనుండి పోరాడుటద్వారానే ఎక్కువ ఉపయోగ ముండేది. రాజాజీ యీ పొరపాటుకు ఒక ప్రధాన కారణముంది. అతడు కాంగ్రెస్-లీగ్ ఐక్యత కావాలని (పాకీస్తాన్ యిచ్చి) ప్రచారం చేయుటద్వారానే జాతీయైక్యతను జాతీయ ప్రభుత్వాన్ని స్థాపించి, జపానును ఎదిరించ గలుగుతామనే వూహలో వున్నాడు, అతనికి ప్రజా కార్యక్రమం మరేదీలేదు. జపానును యెదిరించాల్సిన అవసరాన్ని ప్రజలకు నచ్చచెప్పుట ద్వారాను, ప్రజా రక్షణ దళాలను అన్ని పార్టీల సహకారం నిర్మించి ట్రైనింగు యిచ్చుట ద్వారా ఆచరణలో జాతీయైక్యతకు పాటుబడిన వారౌతామని రాజాజీ గుర్తించలేదు. పై పనులు సాగించుట కాంగ్రెసు తీర్మానాలుకు విరుద్ధంకాదు. అనుకూలం కూడా. అట్టి కార్యక్రమాన్ని రాజాజీ కాంగ్రెస్ లోపల నుండే సాగించగలిగేవాడు. కాంగ్రెసులో నుంచి విడిపోవుటవలన ముఖ్యంగా ప్రాథమిక సభ్యత్వాన్ని వదలివేయడం వలన కాంగ్రెసువాదులకు దూరమయ్యాడు. కాంగ్రెసును మార్చే అవకాశాలు సన్నగిలాయి. అందుచే రాజాజీ రాజీనామా అతడు కోరిన ఫలితాలను యివ్వదు సరిగదా, నష్టాలను కలిగించుతుంది.

కాంగ్రెసులో ప్రముఖ స్థానంలో వున్న ఫాసిస్టు వ్యతిరేకులు ప్రస్తుతము పైన చెప్పిన కార్యక్రమును మాత్రమే సాధించగల్గుతారు. ప్రజా యుద్ధ పాలసీని అర్థం చేసికొన్న యితరులు యింకా ముందుకుపోయి ప్రభుత్వము కొనసాగించుతున్న యుద్ధకృషిలో పాల్గొనాలి. కాంగ్రెస్-లీగ్ ఐక్యతలేనిదే, జాతీయ ప్రభుత్వం స్థాపించనిదే జాతీయ ప్రతిఘటన జయప్రదంగా జరుగదను మాట నిజమే, కాని జాతీయైక్యత, జాతీయ ప్రభుత్వం ప్రస్తుతమున్న అవకాశాలలో యుద్ధ ప్రయత్నాలలో పాల్గొని, జపాన్ వ్యతిరేక పోరాటంలో ప్రజా యుద్ధ పాలసీని అంగీకరించినవారు సర్వస్వం ధారవోయుట ద్వారానే సాధ్యమౌతుంది.

అందుచే ప్రస్తుతం ప్రధాన కర్తవ్యం జపాన్ దాడికి వ్యతిరేకంగా మనకు చేతనైనంతగా సన్నాహాలు చేసి, జాతీయవాదులలో ప్రజాయుద్ధ పాలసీని ఒప్పుకొన్న అగ్రిగాములము పోరాడాలి. తద్వారా జాతీయ ఐక్యత అవసరాన్ని ప్రజలు గుర్తించునట్లు ఆచరణ ద్వారా చేయగలుగుతాము. లీగ్-కాంగ్రెస్ ఐక్యతను, జాతీయ ప్రభుత్వాన్ని సాధించ గలుగుతాము. జాతీయ ప్రతిఘటనను జయప్రదముగా చేయ గలుగుతాము. జపాను దురాక్రమణ దారులను హతమార్చితీరుతాము.

ప్రజాశక్తి

15-7-42 బుధవారం

కమ్యూనిష్టుల పాలసీ

"పీపుల్సువార్" (ప్రజాయుద్ధం) భారత కమ్యూనిష్టుల పత్రిక. మార్క్సిజం-లెనినిజం ప్రపంచ పరిస్థితులను సరిగా అర్థం చేసికోడానికి, మాకు తోడ్పడుతుంది. ఎర్రజెండా క్రింద భారత సహా ప్రజలకు సేవచేయడానికి, మన ప్రాచీన జాతి స్వాతంత్ర్యాన్ని సంపాదించడానికి మేము కృషిచేస్తాము. మన భారత జాతి యొక్క భావి గతి, స్వాతంత్ర్యాన్ని కోరే జాతులన్నిటి యొక్క భావి గతి, ఫాసిస్టు సామ్రాజ్య వాదులగు జర్మనీ, జపాన్, ఇటలీలకు వ్యతిరేకంగా నేడు జరుగుతున్న ప్రపంచసంగ్రామ ఫలితంపై ఆధారపడివుంది. ప్రపంచ సామ్రాజ్యవాదం యొక్క పాపం పండి బద్దలవ సిద్ధంగావుంది ఫాసిస్టురాజ్యాలు యావత్ప్రపంచాన్ని మర్ళ బాని సత్వంలో ముంచే ప్రపంచాధిపత్యం కోసం పోరాడుతున్నాయి.

అందుచే వారికి వ్యతిరేకంగా జరిగేపోరాటం స్వాతంత్ర్యం, ప్రజాస్వామికత్వం కోసం జరిగే ప్రజాయుద్ధమన్నమాట. ఫాసిజంచే పాదాక్రాంతం చేయబడి బానిసత్వ మనుభవించుటా? లేక స్వాతంత్ర్య మనుభవించుటా? అనే సమస్య నేడు మనలను ఎదుర్కొంటూంది.

ప్రజాయుద్ధం :

నేడుజరుగుతున్న ప్రపంచయుద్ధం ప్రపంచ ప్రజలందరి యుద్ధం. అందుచే అన్ని జాతుల ప్రజలు తమ బలాన్నంతటినీ వినియోగించి, తమ సర్వస్వం ధారబోసి యీ యుద్ధాన్ని జయించాలి. తమ స్వాతంత్ర్యాన్ని స్థాపించు కోవాలి.

ప్రజా హక్కులను, స్వాతంత్ర్యాన్ని హరించి, వారిని బానిసలుగా చేయడానికి జర్మనీ, జపాన్, ఇటలీలు పోరాడు తున్నాయి గాన అది ప్రజాయుద్ధమయింది, అందుచేతనే ప్రజలు తమ దేశాలను రక్షించుకోవాలి. ఈ సంగతి గుర్తించని వారు ప్రజల పక్షాన చేర నిరాకరించినట్లే అవుతుంది.

ప్రపంచంలో స్వాతంత్ర్యాన్ని కోరే ప్రజలంతా ఒకే సంయుక్త జాతుల సంఘటనగా ఏర్పడి, అందరికీశత్రువైన అక్సిస్ రాజ్యాలతో పోరాడు తున్నారు. అందుచే యిది ప్రజాయుద్ధం. ఈ సంగతి గుర్తించలేక పోవడం కంట్లోండియు చూడ లేకపోవడమే అవుతుంది.

మొక్కవోని ధైర్యంతో పోరాడుతూ, ప్రజాయుద్ధంలో ఎలా పోరాడాలో ఉదాహరణ పూర్వకంగా చూపుతూ తక్కిన ప్రజలందరకు ఉత్సాహమిచ్చుచున్న సోవియట్ యూనియన్ ప్రపంచ ప్రజలందరికి సాటిలేని నాయకుడుగా నిలబడి వుంది. విజయానంతరం కూడ అన్ని జాతుల ప్రజలకు స్వాతంత్యం, ప్రజాస్వామిక హక్కులు యిచ్చునట్టియు, వివిధజాతుల మధ్య సౌభ్రాతృత్వం సమకూర్చునట్టియు, నూతన ప్రపంచ వ్యవస్థను నిర్మించడానికి సోవియట్ యూనియన్ నాయకుడుగా నిలబడుతుంది. ఇందులో సందేహమేమీ లేదు. తమ ప్రజలలోనూ, ప్రపంచ ప్రజలలోనూ, సోవియట్ ప్రజలలోనూ నమ్మకం లేనివారికే అట్టి సందేహాలు కల్గుతాయి.

ఈ యుద్ధాన్ని అన్ని దేశాల ప్రజల స్వాతంత్ర్య యుద్ధంగానే జయింప గలుగుతాము: అందుచే యిది ప్రజా యుద్ధం. ప్రజలు ఎచట యుద్ధాన్ని తమదిగా భావించి తమ స్వాతంత్ర్య యుద్ధంగా పోరాడు తున్నారో అచట జయప్రదంగా ఫాసిష్టు దుండగీడులను ఎదుర్కొంటున్నారు. ఎచట పరిపాలకులు ప్రజలలో అట్టివిశ్వాసాన్ని కలుగ జేయ జాలక పోయారో ఆ దేశాలు దురాక్రమణ దారులకు హస్తగతమయ్యాయి. ప్రజా భీష్టాలను పరిపాలక వర్గాలు ఎదిరించుట చేతనే యూరపు ఖండాన్నంతటిని గోల్పోయారు. ఒకదాని వెంట మరొకటిగా తూర్పుదేశాలను నష్టపోయారు. ఇపుడు దురాక్రమణకు పాల్పడిన దేశాల ప్రజలేగాక, స్వాతంత్ర్యాన్ని గోరే ప్రజలందరూ తమకు రానున్న ప్రమాదాన్ని గ్రహించారు. ఫాశిష్టులకు ఒక్కొక దేశం బలిఅవుతూంటే, ఫాసిష్టు దుండగీడుల అపాయం ఒక్కొక అడుగే తమకు సమీపానికి వస్తూందని అర్థంచేసికొన్నారు. తమ పాలకులపై తీవ్రమైన ఒత్తిడి తెస్తున్నారు. దీనిని తెలసికోలేక పోవడం ప్రస్తుత చరిత్రను అర్థంచేసికొన లేక పోవడమే అవుతుంది.

ఇది ప్రజాయుద్ధం అవునాకాదా అనే సమస్య, పరిస్థితులతో సంబంధంలేని ఛాందస వాగ్వాదం కాదు. ప్రస్తుత పరిస్థితులయొక్క యదార్థరూపాన్ని "ప్రజా యుద్ధము" అనేమాటలు చక్కగా తెలియజేస్తున్నాయి. అవి ప్రజలకు తమ మార్గమేదో నిరూపించు తున్నాయి; కర్తవ్యాలను స్పష్టపరుస్తున్నాయి. మన ప్రజల ప్రధాన రాజకీయసంస్థఅయిన కాంగ్రెసు నాయకులు బ్రిటీషు సామ్రాజ్యవాదులు మనపై పాలించుచుండగా యిది ప్రజాయుద్ధమెలా అవుతుందని సందేహించుతున్నమాటనిజమే. ఫలితాలు ప్రజలకు అనుకూలంగా వుంటాయా లేక వ్యతిరేకంగా వుంటాయా అని పరీక్షించే ఒకపిడిరాయి ఆచరణ.

కమ్యూనిష్టులు యుద్ధాన్ని మనదిగా చేసికోడానికి అనుసరించుతున్న జాతీయ పాలసీ ఏమిటి? ప్రజాయుద్ధపాలసీని నిరాకరించేవారు మనజాతిని ఎటునడుపుతారు?

జాతీయ ప్రతిఘటన :

మన జాతి అంతా దురాక్రమణదారుని అన్ని విధాలా ఎదిరించాలని, ఒక భారతీయుని కంఠంలో ప్రాణం వున్నా మన మాతృదేశ రక్షణకు పూనుకోవాలని మేము బోధించుతాము. బ్రిటీషు నిరంకుశాధి కారులు ప్రభుత్వాన్ని సాగించినంత మాత్రాన మన దేశం మనదికాకపోదని మేము ప్రకటించుతాము. విదేశ ప్రభుత్వం మనపై వుండటం వలన మనకష్టాలు హెచ్చుతాయనీ బాధ్యత మరింత ఎక్కువవుతుందని నమ్ముతున్నాము. మనం బ్రిటనుకు బానిసలుగా వున్నాము గాన నిస్పృహాయుల మనుకోడం జాతీయతను వదలుకోడమే అవుతుంది. బానిస యజమానుల మార్పిడికి సిద్ధపడినట్లేఅవుతుంది. అధికారులను భారతదేశాన్ని రక్షించలేరని తిడుతూ, మనంతట మనం జాతీయరక్షణకు పూనుకొన నిరాకరించడం, ప్రజలలో ఓటమితత్వాన్ని ప్రచారం చేయడమే అవుతుంది మన పవిత్రభూమి దురాక్రమణ దారుల హస్తగతమవడం తప్పని సరి అనే భావం కలిగించడమే అవుతుంది. జాతీయప్రభుత్వం లేనిదే రక్షణ సాధ్యంకాదని ఒకవైపునచెబుతూ, మనకు అన్నీ వదిలేదాకా వేచివుందామని అనుకోడం తెలివితక్కువ. జపాను దుండగీడులు అప్పటి దాకా వేచి కూర్చోరు బ్రిటీషు అధికారులు తమ స్థానాలను ఖాళీచేసి, అంత కంటే బాగా నిర్వహించ గల దేశభక్తులకు అప్పగించు తారను కోడంవెర్రి. మన మాతృదేశ భక్తిని ఋజువు చేసికోడానికి ఎట్టి షరతులు మనకు వుండరాదు. అందుచే మేము ప్రతి భారతీయుని ఫాశిష్టు దురాక్రమణ దారులకు వ్యతిరేకంగా జాతీయ రక్షణ చేయడానికి ఆహ్వానించుతాము. దీనిలో ఎట్టి మినహాయింపులూ లేవు.

జాతీయైక్యత :

మన జాతీయ రక్షణ జయప్రదంగా జరగాలంటే జాతిఅంతటి ఐక్యతకొరకు మనము పాటుబడాలి. ఇది మన జాతికి విషమపరీక్ష. మనపై కఠినమైన బాధ్యతవుంది. ఏమంటే జాతీయ ప్రభుత్వం లేక పోయినా, విదేశప్రభుత్వం చేతుల్లో యుద్ధనిర్వహణవున్నా, మనం జాతీయ రక్షణను అర్గనైజుచేయాలి. ప్రజలు - ప్రభుత్వం - సైన్యం మధ్య ఐక్యతద్వారా వచ్చే బలం నేడు మనకులేదు. మనకు ఉన్న బలమల్లా మన దేశభక్తి, మన బంగారు భూమిపై మన కున్న ప్రేమపై ఆధారపడిన మన జాతీయ ఐక్యత మాత్రమే.

ఐక్యతకు వ్యతిరేకంగా చెప్పే వాదనలన్నిటినీ మన సోదర దేశభక్తులపై నమ్మకం లేక పోవడంగానే త్రోసివేస్తాము. ఏమంటే ఆ వాదన మన జాతీయతకు అర్థమైనట్లు ప్రజలను సమీకరించడానికి, నిరాకరించడానికి దారితీస్తుంది. మన జాతిగతిని మనమే నిర్ణయించుకోవాలనే విశ్వాసం లేకుండా చేస్తుంది. మన కందరికి ప్రియమైన మాతృభూమికి ప్రమాదం రానున్నది. మన సోదరీమణుల గౌరవం, మన పొలాలలోవున్న పైరులు, దుకాణాలలోవున్న వస్తువులు వగైరా అన్నిటికి ప్రమాదం రానున్నది. అందుచే మేము మన ప్రజలలో గాఢమైన దేశభక్తిని రగుల్కొల్పడానికి మన మాతృభూమి సందేశాన్ని యివ్వడానికి మేము పూనుకొంటాము. జాతీయ రక్షణకొరకు జాతీయైక్యత కావాలని; ప్రతి భారత యువకుడూ, యువతీ మన జాతీయ స్వాతంత్ర్యజెండా క్రింద నిలబడాలని; అన్ని పార్టీలు, అన్ని సంస్థలు ఒకే జాతీయరక్షణాశంతో సంఘటింపబడాలని మేము కోరుతున్నాము. నలుబదికోట్ల భారతప్రజలు భుజం భుజం కలిపి నిలబడితే ఫాసిష్టు దురాక్రమణదారుల దురాశలు పటాపంచలైపోతాయి.

కాంగ్రెసు-లీగ్ ఐక్యతద్వారా జాతీయైక్యతను నిర్మించడానికి మేము కృషిచేస్తాము. అవిరెండూ నేడు మన ప్రజల ప్రధానసంస్థలు కాంగ్రెసు-లీగ్ ఐక్యతలేనిదే జాతీయైక్యత వాగాడంబరం మాత్రమే అవుతుంది. జాతీయైక్యతలేనిదే జాతీయరక్షణ సాధ్యంకాదు. అసంఖ్యాక దేశభక్తులు యుద్ధంలో తమప్రాణాలను అర్పించుతారు. కాని జాతీయైక్యతలేనిదే, ప్రజలందరిని సంఘటిత పరచనిదే, క్రమంగా ప్రతిభారతపుత్రుడు, పుత్రిక తనస్థానంలో నిలబడి జాతీయ రక్షణకొరకు పోరాడకపోతే ఫాసిష్టుదుండగీడులు త్రోసుకువస్తారు.

అట్టి ఐక్యతకు ఇపుడేమి అడ్డుగావుంది? అకారణమైన అర్థంలేని అనుమానాలు ఈ ఆటంకాలను తొలగించడం సాధ్యమవుతుంది. ఫాశిష్టు దురాక్రమణదారులు దగ్గరకు వచ్చేకొలదీ జాతీయ రక్షణా ఉద్యమం వృద్ధి అవుతుంది. ఐక్యత కోసం ఆతురత హెచ్చి నలుబది కోట్ల ప్రజల సంయుక్త బలం, ప్రాచీన నాగరికత దేశం సంయుక్త కృషి ద్వారా ఆటంకాలు తొలగించబడుతాయి.

ఐక్యతకు పునాది :

మన జాతీయైక్యతకు పునాది ఏమిటి? భారత స్వాతంత్ర్యం కోసం పోరాడునప్పుడు మనం భారత ప్రజలందరికి స్వయం నిర్ణయ సూత్రాన్ని కోరుతున్నాము. అదేవిధంగా భారత ఖండంలో నివసించే జాతులన్నిటికి కూడా విడిపోయే హక్కుతో సహాస్వయం నిర్ణయ సూత్రాన్ని అంగీకరించాలి. అనగా స్వయం నిర్ణయ సూత్రమే మన జాతీయైక్యతకు పునాదిగా వుంటుంది. ఆ నినాదం క్రిందనే భారతీయు లందరిని జాతీయరక్షణకోసం సమీకరించుతాము. భారతదేశాన్ని భారతీయుల కొరకు రక్షించుతాము. భారత జాతీయోద్యమంతా వేటిపై నిర్మించబడిందో ఆ "స్వాతంత్ర్యం ప్రజాస్వామిక హక్కులే" మన జాతీయైక్యతకు పునాదిగా వుంటాయి.

మనమంతా మనమాతృ దేశాన్ని రక్షించు కోడానికి,భారత స్వాతంత్ర్యాన్ని సంపాదించు కోడానికి ఐక్యమవుతాం, భావి స్వతంత్ర భారత దేశంలో ఒక సంఘాన్ని మరో సంఘం పీడించదు; ఒకజాతిపై మరోజాతి పెత్తనం చేయదు. అందరూ తమతమ మాతృభూమిలో తమ జీవితాన్ని స్వేచ్ఛగా అనుభవించడానికి హక్కుకలిగి వుంటారు. అనుమానాలను తొలగించడానికి వాగ్దానం చేదాం; విశ్వాసాన్ని కలిగించ డానికి ఆహక్కులను అమలు జరుపుదాము.

స్వయం నిర్ణయ సూత్రంపై ఆధారపడిన జాతీయైక్యత భారత దేశాన్ని చీలికలు గావించదుసరిగదా, యింకా గొప్ప ఐక్యతకు దారితీస్తుంది. ఐక్యత లేకపోతే సర్వ నాశనం సంభవించుతుంది. ఐక్యత సాధించితే మనజాతిని రక్షించుకోగల్గుతాము; జయ మొంది తీరుతాము. జాతీయ రక్షణ కోసం ఏర్పడిన జాతీయ ఐక్యసంఘటనలో మన రక్తాన్ని ధారబోస్తాము; భారత స్వాతంత్ర్యమనే ఉత్సాహంతో మన ప్రజారక్షణ కొరకు పోరాడుతాము. ప్రజాసామాన్యంలో విశ్వాసము లేనివారు జాతీయైక్యత పునాదిగా కల్గిన జాతీయ రక్షణభవిష్యత్తులో జాతివిచ్ఛిన్నమైపోడానికి దారితీస్తుందని చెబుతున్నారు. భావిగతిపై మనకున్న ఆత్మవిశ్వాసం, ప్రజలతో మనకున్న నమ్మకం నేడు జాతీయైక్యత కోసం పని చేయుట ద్వారా భవిష్యత్తులో యింకా గొప్ప ఐక్యతకు దారితీస్తుందని విశ్వాసం కల్గించుతుంది. జాతీయ రక్షణ కోసం నిర్మించబడే ఐక్యత విజయం తరువాత జాతీయ పునర్నిర్మాణంలో ఇంకా విశాలమైన ఐక్యతగా పరిణామం చెందుతుంది. మన దేశ ఉత్తర సరిహద్దుకు ఆవలనే వున్న సోవియట్ యూనియన్ వైపు ఒకసారి చూడాం. అచట ప్రతి జాతికి విడిపోయే హక్కుతో సహా స్వయం నిర్ణయ హక్కు యివ్వబడింది, ఒకప్పుడు మనవలెనే పీడించబడుతూ, తగవులతో కుమిలిన వివిధ జాతుల ప్రజలు నేడు స్వతంత్రులయి స్వేచ్ఛగా ఐక్యతతో ఒక కుటుంబంవలె నివసించు చున్నారు.

స్వయంనిర్ణయ హక్కును మనంలంపంగా మైనారిటీలకు యివ్వడం లేదు. ఏమంటే అలా అనుకోడం మైనారిటీలను, వెనుక బడిన జాతులను అవమాన పరచడ మవుతుంది. మనం స్వయం నిర్ణయ హక్కు వారి జన్మహక్కు కాబట్టి అంగీకరించు దామంటున్నాము. ఐక్యత కోసం ఏదోవిధంగా మ్రింగవలసిన చేదు మాత్రగా మేము దానిని భావించడం లేదు. అది నెరవేర్చ బడాలసిన ధర్మంగా ఎంచుతున్నాము. స్వయం నిర్ణయసూత్రంపైనిర్మించబడిన ఐక్యత ఒకటే మన మాతృదేశాన్ని రక్షించడానికి అవసరమయిన సంపూర్ణ ఐక్యతకు మార్గమని మాఅభిప్రాయం. అపుడే మన ఆశయం న్యాయబద్ధమైనదని నమ్మకమేర్పడి, యుద్ధరంగంలో సైనికుల మధ్య సోదరభావం ఏర్పడి, వీరులవలె పోరాడ గల్గుతారు. విజయానంతరం స్వాతంత్ర్యం న్యాయంపై ఆధారపడిన భారత దేశాన్ని నిర్మించు తారు.

జాతీయ ప్రభుత్వాన్ని స్థాపించాలి

మన జాతీయ రక్షణ జయప్రదంగా సాగించడానికి జాతీయ ప్రభుత్వం కావాలనే దేశభక్తుల అభిప్రాయంతో మేము ఏకీభవించుతాము. అది ప్రజల ప్రధాన కోర్కె అయిన మాట నిజమే. దానిని ఎలా సంపాదించాలా అనే విషయంలోనే మేము బేధించుతాము.

మన మాతృదేశం ఎడల మన కనీస కర్తవ్యాన్ని నెరవేర్చుదాము. జాతీయరక్షణ కొరకు పాటుబడతాము. విదేశ పరిపాలన అనే ఆటంకాన్ని లెక్కచేయకుండా జాతీయ రక్షణకొరకు కృషి చేయడం భారత దేశ భక్తులను నేడు ఎదుర్కొంటున్న ముఖ్య కర్తవ్యం. అందుచే మన బలాన్నంతా కేంద్రీకరించి జాతీయైక్యతను సాధించాలి. జాతీయ రక్షణకు పూనుకోడం ద్వారానే జాతీయైక్యతకు దారితీస్తాము. కాంగ్రెసు-లీగ్ ఐక్యతను సాధించితే జాతీయ ప్రభుత్వం అడిగి నంత మాత్రాన వస్తుంది. మన జాతీయ బలాన్ని కోర్కెను సాధించడమే మన జాతీయ కర్తవ్యం జాతీయ ప్రభుత్వాన్ని సాధించడానికి ఇదొకటే మార్గం.

జాతీయ ప్రభుత్వం లేనిదే రక్షణ సాధ్యమే కాదనే వారి వాదనను పిరికి తనంగా మేము త్రోసి వేస్తాము. ఆవాదన మన దేశాన్ని ఫాశిష్టులకు హస్తగతం కాడానికి అవకాశ మిస్తుంది. జాతీయ ప్రభుత్వాన్ని తేలేదు. "ముందు బ్రిటను మనకు జాతీయ ప్రభుత్వాన్ని యివ్వనీయండి. తరువాత జాతీయైక్యత దానంతటదే వస్తుంది. తరువాత రక్షణ ఆర్గనైజు చేదాం" అనే వాదనను మేము నిరాకరించుతాము, ఏమంటే ఇది బ్రిటీషు పాలకులు మనకు జాతీయైక్యతను గురించి నీతులు చెప్పడానికి అవకాశమిస్తుంది. జాతీయ రక్షణను విదేశ పాలకుల చేతులలోనే విడిచివేస్తుంది. నిస్పృహాయులవలె అదృష్టం కోసం ఎదురు చూడట మవుతుంది.

వేచి కూర్చోడం ద్వారా జాతీయ ప్రభుత్వం రాదు. ఫాశిష్టులతో పోరాడటం ద్వారానే వస్తుంది. జాతీయైక్యత, జాతీయ రక్షణను బలపరచడమేగాకుండా జాతీయప్రభుత్వాన్ని సంపాదించుతుంది. జాతీయ రక్షణ కొరకు జాతీయైక్యతను ఎంతవరకు సాధించుతామో అంతవరకు జాతీయ ప్రభుత్వాన్ని సాధించుతాము.

జాతీయ ప్రభుత్వం కావాలనే భారతీయ వాంఛపై భారత ప్రయోజనాలేగాక సంయుక్త జాతులన్నిటి భావిగతి ఆధారపడివుంది. భారత దేశ రక్షణపైనే చైనాగతి ఆధారపడివుంది. అమెరికా యుద్ధగతికూడ దీనిపైనే ఆధారపడివుంది. భారత దేశం జపాను చేతుల్లోపడితే జపాను నావికాదళం జర్మనీ సైన్యంతో సహకారం చేయడానికి అవకాశం కల్గుతుంది. సోవియట్ యూనియన్ వేరుపడిపోతుంది. బ్రిటీషు ప్రజల త్యాగం వృధా అవుతుంది. ప్రస్తుతగవర్నమెంటు ప్రజలనుసమీకరించలేని మాటనిజమే, భారత ప్రజలకు ఆసంగతితెలుసు: కాని ప్రపంచ ప్రజలకుతెలియదు, భారత దేశంపై దాడి ప్రారంభమవగానే ప్రజలకు - ప్రభుత్వానికి - సైన్యాలకు మధ్యసహకారం లేదని ప్రపంచ ప్రజలు గ్రహించుతారు. తమకోసమే "సంయుక్త జాతులు" అడ్డుపడి భారత దేశ రక్షణ బలపడేలాగు రాజకీయ సమస్యను పరిష్కరించాలని ఒత్తిడి తెస్తాయి; బ్రిటీషు ప్రభుత్వం జాతీయ ప్రభుత్వాన్ని యివ్వడం తప్పని సరి అవుతుంది.

భారత ప్రజలు, నాయకులు ఫాశిష్టులను దునుమాడుతున్నారని ప్రపంచ ప్రజలు గ్రహించితే వారు భారత ప్రజలకు అనుకూలంగా ఒత్తిడి తెస్తారు. భారత దేశభక్తులు తమదేశ రక్షణ కొరకు పోరాడ నిరాకరించితే బ్రిటీషు సామ్రాజ్యవాదులు ప్రపంచప్రజల బలంమనకు లేకుండా చేయగలుగు తారు.

బ్రిటనుకు యింకా అపజయాలు వస్తే లొంగుతారనే వాదనను మేము త్రోసివేస్తాము. పోరాడ వలచుతున్న మనం జపానును కొన్ని రాష్ట్రాలు అక్రమించు కోనిచ్చి బలహీన పడటానికి అంగీకరించ లేము మన కొరకు యితరులు పోరాడ్తుతుంటే, వారి ఓటమినుంచి ఫలితాలు మనకు వస్తాయనే నైచ్యానికి పాల్పడజాలము.

దేశరక్షణలో సహకారం :

ప్రస్తుత ప్రభుత్వం గావించే ప్రతి రక్షణ కార్యానికి అది ఫాశిష్టులను దెబ్బకొట్టేదిగా ఉన్నంతవరకు సహకారం చేయాలని మేము ప్రచారం చేస్తాము.

పాత సహాయ నిరాకరణోద్యమ దృక్పథంతో యుద్ధప్రయత్నాలకు సాయపడడమంటే మనపై బ్రిటీషు పాలనను బలపరచడమే అవుతుందనే వాదనతో మేము ఏకీభవించము. సహకారం మనలను, మన రక్షణలను బలపరుచుతుంది. ఫాశిష్టులను, దూరంగా తోలడానికి సాయపడుతుంది.

ప్రభుత్వం విదేశపుది,నిరంకుశమైనది. అగుట చేత దేశంలోని జాతీయ విప్లవశక్తులపై ఆధారపడు తుంది. అదిప్రజలను, వారికోర్కెలను తీర్చి, ప్రజాయుద్ధంకోసం సమీకరించదు. అదిచేసే అనేక చేష్టలు ఫాశిష్టులకంటే ప్రజలనే దెబ్బగొడుతాయి. మన ప్రజలను సమీకరించి అట్టివానిని ఎదిరించి, ప్రజాభీష్టాలను నెరవేర్చడానికి కృషి చేస్తాము. తర్వాత ఫాశిష్టులకు వ్యతిరేకంగా రంగాన్ని విశాల మొనర్చి బలపరుస్తాము.

యుద్ధంలో విజయంకోసం ప్రజాకోర్కెలను వదులు కోవాలని నిరంకుశాధి కారులు కోరుతారు. ప్రజలకోర్కెలను తీర్చుటద్వారా జాతీయ రక్షణ కొరకు, ఫాశిష్టులను దునుమాడడానికి ప్రజలను సమీకరించుదామని కమ్యూనిష్టులం కోరుతాము.

భారత కమ్యూనిష్టులం మన జాతియందు వుంచే పాలసీ ప్రధానంగాజాతీయమైనది. అది మన జాతీయ జీవనాన్ని రక్షించు తుంది. స్వాతంత్ర్యాన్ని సంపాదించుతుంది. అదివిశ్వ మానవ కళ్యాణానికి కూడ అవసరమైనది. దానిని అను సరించడం ద్వారా భారతదేశం పోరాడు తున్న ప్రపంచ ప్రజలందరకు సాయపడుతుంది. ప్రపంచ ప్రజల అంత భారత దేశానికి చేయూతుతుంది. మన ప్రజలయందునూ ప్రపంచ ప్రజల యందునూ సంపూర్ణ సమ్మతముంచి మనం ఫాశిష్టు దుండగీడులను కూత మాన్పడానికి కృషిచేద్దాం. జాతీయ రక్షణ కొరకు సర్వస్వం ధారపోద్దాం జాతీయైక్యతను సాధించుదాము. జాతీయ ప్రభుత్వాన్ని స్థాపించుదాం, ప్రపంచ విముక్తి, భారత స్వాతంత్ర్యం యివే మన ఆశయాలు.

("పీపుల్స్‌వార్" నుండి)

(8 వ పేజీ తరువాయి)

జీర్ణించిన దుస్తులు, చలిబాధకు భీకి, ముద్దయివంత మైఖల్లతో వున్నారు నిన్నటి భీరులు నేటి భీరులు, చచ్చిపావని తమ సైనికుల చంపే పారిపోతున్నారు. ముక్కలుకూ, నక్కలకూ, ఉన్న కళేబరాలు చాలవన్నట్లు, కాల మహిమ!

రోడ్డు పశ్చిమదిక్కు పోతోంది. 130 సంవత్సరాల పూర్వం రష్యన్ దళాల ధాటి కాగలేక "విశ్వవిజేత"లు పిక్కబలం ప్రదర్శించిన బాట యిదే. నెపోలియన్ జాతక ఫలితాలు నిర్ణయించిన "బొరొడినో" రంగం యిదే.

వెన్నంటిన రెడ్ఆర్మీకి వెన్నిచ్చి పారిపోతూన్న జర్మనులు మార్గంలో కనిపించినదాన్నల్లా ధ్వంసం చేస్తూ తమ పిరికితనాన్నీ, పోకిరీతనాన్నీ ప్రదర్శిస్తున్నారు ప్రపంచానికి. సుందర సౌధాలన్నీ శిధిలం చేస్తున్నారు. మహా నగరాలు మట్టిపాలౌతున్నాయి. చేజిక్కిన రెడ్ఆర్మీ సైనికుల ప్రాణంతో తగలబెడుతున్నారు. పతితల నపవిత్రం చేస్తూ పసిపాపల ప్రాణాలు తమ కరకుకత్తుల కాహుతి జేస్తూ ఆ నరహంతకులు పశుత్వం ప్రదర్శిస్తూ వున్నారు.

ఈ చర్యల్ని ప్రాణంతో మరచిపోము. క్షమించం గూడా. శత్రువలయం అనేకచోట్ల భేదించారు సోవియట్ సైనికులు పట్టణాలను, పల్లెలనూ పునరాక్రమించుకొని నాజీ దౌష్ట్యాలనుండి విముక్తి కల్గిస్తుంటే ప్రజలంతా తమ సైనికులకు సుస్వాగత మిస్తున్నారు. కాలినిన్ క్లిన్ వొలొకొలామ్స్క్, మిఖైలావ్, ఇస్త్రా, తుదకు మాస్కోపై జర్మన్ దాడులకు కీలక స్థానంగా ఉపయోగించిన మెజాయిస్క్‌ను గూడా స్వాధీనం చేసుకున్నారు.

పిల్లలంతా పొంగిన హృదయాలతో పదాతిదళాలవైపు పరుగిడుతున్నారు. వృద్ధులంతా తమ వీర యువకుల ధీరత్వానికి అహ్లాదంతో ఆలింగనం చేస్తూ ఆశీర్వదిస్తున్నారు. తమ విప్లవ కర్తవ్యాన్ని స్మరించుకొని విజయంపై విశ్వాసంతో సాగిపోతున్నారు సైనికులు.

క్రెమ్లిన్‌పై విప్లవ పతాకం విజయోత్సాహముతో చిందులు వేస్తోంది. ప్రపంచ పీడిత ప్రజల హృదయాల్లో ఆశాజ్యోతి ప్రతిబింబిస్తోంది. మాస్కో రక్తపిపాసుల రక్తం చవి చూస్తుంది.

గిరీశం,

(మాస్కో న్యూస్‌నుండి)

డిటెన్యూలకు స్వాగతం

ది 6-7-42 తేదీని కాకినాడలో, టౌన్ ట్రేడ్ యూనియన్ విద్యార్థి సంఘాల యాజమాన్యమున, వెల్లూరు జైలునుంచి విడుదలై వచ్చిన కామ్రేడ్ పందిరి జగదాంబగారికి స్వాగతమివ్వడానికి గాను బహిరంగ సభ జరిగింది. కామ్రేడ్ మేకా పట్టాభిరామయ్యగారు అధ్యక్షత వహించారు, ఫాసిష్టు వ్యతిరేక డిటెన్యూలను, రాజకీయ ఖైదీలను అందరినీ విడిచిపెట్టాలని, కొందరిపైనున్న ఆంక్షలను తొలగించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానింపబడింది.

చైనా దినోత్సవం

జూలై 7వ తేదీ చైనా జాతీయ దినోత్సవం ఆంధ్రదేశమంతటా జరుపబడింది. ఈ దినోత్సవాలు యువజన, కార్మిక, విద్యార్థి సంఘాలు, ఫాసిష్టు వ్యతిరేక ప్రచార సంఘాల యాజమాన్యాలను జరిగాయి. కొన్ని చోట్ల కాంగ్రెసు సంఘాలు కూడ జరిపాయి, పట్టి బహిరంగ సభలేగాకుండా పూరేగింపులుకూడ జరిగాయి. ఈక్రిందిచోట్ల జరిగినట్లుమాకు రిపోర్టులు వచ్చాయి.

కాకినాడ, తుని, ఏలూరు, నాయుడు గూడెం, ముళ్ళ, బెజవాడ, వానపాముల, వెంట్రప్రగడ, కురుమద్దాలి, గుంటూరు, పరుచూరు, కొల్లూరు, త్రావ, కనగాల, వెంకటగిరి, నాయుడుపేట, కొరిటపాడు, పొన్నెకల్లు.

విద్యార్థి సంఘాలు

కొల్లూరు

8-7-42 తేదీని కొల్లూరు విద్యార్థి సంఘం, కంఠంనేని వేణుగోపాలరావు గారి అధ్యక్షతను జరిగింది. ఈ క్రింది తీర్మానాలుగావించబడ్డాయి.

(1) జిల్లాబోర్డు వారు, కమర్షల్ క్లాసులు తీసివేయుటను, 4 వ క్లాసులు ఎత్తివేయుటను, నిరశించుతూ, తీర్మానించబడింది.

(2) ఢిల్లీ విద్యార్థి ఫాసిష్టు వ్యతిరేక మహాసభలో జరిగిన తీర్మానాలు ఆమోదిస్తూ ఆలిండియా విద్యార్థి సంఘాన్ని అభినందిస్తూ తీర్మానం చేశారు.

వెంకటగిరి

ది 12-6-42 తేదీని వెంకటగిరి పాత విద్యార్థి సంఘ వార్షికోత్సవం జరిగింది. శ్రీ గా. చంద్రశేఖరరావు ఎం. ఏ. (డిప్యూటీ సబ్ రిజిష్ట్రారు ఆఫ్ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షత వహించారు.

అఖిలభారత కిసాన్ మహాసభ: బిహాటా

కామ్రేడ్ పి. సి. జోషీ

"స్వామీజీ నేడు నిరంకుశాధికార వర్గానికి ప్రియమిత్రుడయ్యాడు. శిష్ట కాలంలో వారికి ఈయన మీదనే ఆశ. ఈయనే వారికి ఓదార్పు." అని ప్రాసిద్ధి "సెర్చిలైట్" అనే పత్రిక తన సంపాదకీయంలో, (20-5-42) కాంగ్రెసు పత్రికలు స్వామీజీపై కురిపించే యీషణపరంపరలలో ఇది ఒక చిన్న ఉదాహరణ మాత్రమే. స్వామీజీ మీద వారు రెండు అపరాధాలు మోపు తున్నారు. ఒకటి గవర్నమెంటు పక్షానికి పోయాడని, రెండోది కమ్యూనిస్టులతో ఏకీభవించుచున్నాడని. ఈ కాంగ్రెసు నాయకులనీ, సత్రివల్సీ చేయూతగా తీసుకుని కాంగ్రెసు సోషలిస్టులు అఖిలభారతకిసాన్ సభనుంచి విడిపోయి సులో కిసాన్ సభ స్థాపించి నాటకం ఆడుతున్నారు.

ఆహ్వానము

బిహటా కాన్ఫరెన్సుకు ఎప్పుడని ఆహ్వానిస్తూ స్వామీజీ వద్దనుంచి ఒక అర్జంటు జాబువచ్చింది. స్వామీజీని ధిక్కరించడమంటే సామాన్యంకాదు. కాని నాకు అస్వస్థతగావుంది. కామ్రేడ్సు, డాక్టరు, ఎక్కడికీ కదలవద్దని సలహా యిచ్చారు. అప్పుడు నాకు నిర్బంధములో వున్న కేంద్ర కిసాన్‌నాయకులు తలపుకువచ్చారు నా వెళ్ళడంలో ఇంతే ప్రయోజనం వున్నా లేకపోయినా, అ॥ భా॥ కిసాన్ సభలో మన ఐక్యతను చూపడానికైనా బిహటా కాన్ఫరెన్సుకు వెళ్ళాలనే నిశ్చయించుకున్నాను.

బిహటాలో నేను దిగినప్పుడు బీహార్ కిసాన్‌సభా నాయకులైన కాంగ్రెస్ సోషలిస్టులుగాని, ఫార్వర్డుబ్లాకు వారుగాని నాకెవరూ కనిపించలేదు. వారు మననుంచి విడిపోయి గాలికి కొట్టుకుపోయారు. ఆకథంతా అందరికీతెలిసిందే. ఒకప్పుడు మనకు సహచరులైన వారుకూడా, ప్రజలనుంచి దూరమయ్యే వెడమార్గాలు పడితే ఎలా పోతారో స్వామీజీ నాకు విపులీకరించాడు.

"వారు విడిపోయారు పోనీయండి. వారెప్పుడు పర్కాళ్లుకారు. నాయకుల లాగ పైన కూర్చుందామను కున్నారు. అలా కూర్చుని వారు కిసాన్ సభ నంతనీ పాడుచేశారని నేనిప్పుడు గుర్తించాను. వారితో వర్కరు అనే వాడొక్కడుకూడా వెళ్ళలేదులెండి" అన్నాడు. స్వామిజీ ప్రతినిధుల మంచిచెడ్డలు కనుక్కుంటూ వారి క్యాంపులచుట్టూ తిరుగుతూన్న యువక రైతుబిడ్డల గుంపుల్ని నాకు చూపించాడు. నేను మెల్లగా ఆ గుంపులో దూరాను. ఇదివరకు గయా కాన్ఫరెన్సులో పరిచయమైన ముఖాలు చాల కనబడ్డాయి.

ప్రజాయుద్ధం మన జాతీయ రక్షణను గురించి క్రిప్సు రాయబారాలు ఎందుకు విఫలమయ్యాయనీ, జాతీయ ప్రభుత్వం వస్తుందా రాదా? అని చైనా, సోవియట్ యూనియన్‌లను గురించి వారు మహా తీవ్రంగా చర్చించు కుంటున్నారు. నేను దగ్గరికి వెళ్లేసరికి యెందుకనో చరిచప్పుడు లేకుండా చర్చలు మానివేసేవారు. కాని వారు నన్ను వేసిన ప్రశ్నలుచూస్తే గయ కాన్ఫరెన్సు నాటికంటె కుర్రాళ్ళు రాజకీయంగా ఎంతో అభివృద్ధి చెందారని మాత్రం చెప్పగలను. వాళ్ళిప్పుడు కిసాన్‌సభ పాలసీ నిర్ణయించేపని పెద్దలకు వదిలేసే కుర్రాళ్ళుకారు. పరిస్థితులను అర్థంచేసుకోగలిగిన నూతనశక్తి ఉత్సాహం ఈ రైతు బిడ్డలలో ద్యోతకమవుతున్నాయి. పైకి చింది ప్రకాశిస్తున్నాయి. ఈ యుద్ధ సమయంలో గత రెండు మూడు సంవత్సరాలనుంచీ నిర్బంధ విధానంతో ఎంత అణచబడినా, విచ్ఛిన్నం చెయ్యడానికి ఎంత ప్రయత్నింపబడినా, కిసాన్ ఉద్యమం చెక్కుచెదరలేదు. అభివృద్ధి అయిందికూడ. రైతు ఉద్యమం నేడు రైతు బిడ్డల చేతులలోనే వుంది. వీరిలో 300 మంది యువకులు కమ్యూనిస్టు పార్టీలో చేరుతామని ఒత్తిడి చేస్తున్నారనికూడ విన్నాను. ఇదంతా చూచేసరికి నా జబ్బు సగం ఎగిరిపోయింది. మహాసభ ప్రారంభోత్సవంలో 50, 60 వేల రైతులమధ్య "జపాన్ - హమారా - దుష్మన్" (జపాను మనకు శత్రువు) అని పాడిన పాట ప్రతివానిలోను నూతన జ్ఞానోదయాన్ని ఉద్రేకాన్ని కలిగించుతుంది.

ఉపన్యాసాలు

యదునందనశర్మ ఆహ్వాన సంఘాధ్యక్షుడు. మంచి ఆజాన బాహుడు. ఎంత పెద్ద విగ్రహమో అంత స్పష్టంగాను, ఉద్రేకంతోనూ మాట్లాడుతాడు.

మనలో మనకున్న అభిప్రాయ భేదాలు తరువాత చూచుకోవచ్చు. ముందు ఫాసిజంనుంచి మనలను మనం కాపాడుకోవాలి" అని చెప్పాడు స్వామీజీకి ఆయన కుడిభుజం.

ఇందులాల్ యాగ్నిక్ సభాధ్యక్షుడు. తన బొంబాయి హిందూస్తానీలో ఫాసిస్టు ప్రతిఘటనను గురించీ, జాతీయైక్యత - జాతీయ ప్రభుత్వాలను సంపాదించడం ప్రపంచ ఫాసిస్టులను ఓడించడానికి ఎంత అవసరమో తెలియజేస్తూ ధారాళంగా ఉపన్యసించాడు. నెహ్రూ పంథాకు కమ్యూనిస్టులపంథామధ్య తాడుమీదనడిచే గారడీ పని చేశాడు. మొత్తానికి పడకుండా మాత్రం చేయగలిగాడు.

ప్రతినిధుల సమావేశం

ప్రతినిధుల సమావేశంలో నాగపూర్ తీర్మానం మొట్టమొదట చర్చకువచ్చింది, యుద్ధంపట్ల మన దృక్పథంలో వచ్చిన మార్పును తెలియజేస్తూ ఈ యుద్ధంలో స్వాతంత్ర్యాభిలాషులైన దేశాలన్నీజయించాలనీ, చైనా సోవియట్ యూనియన్‌లతో మన ఐక్యతను ప్రకటించుతామని, మన దేశ సాధన సంపత్తిని ఎక్కువగాను చురుకుగాను యుద్ధ ప్రయత్నాలకు సమాయత్త పరచడానికి జాతీయ ప్రభుత్వం అవసరమనీ ఆ తీర్మాన ఉద్దేశం. రంగాగారు ఈ తీర్మానానికి గాంధియను బురఖా తొడుగుదామని గంటలకొలది ప్రయత్నించాడు. ఆయన చెప్పేదంతా ప్రతినిధులు ఓపికతో శ్రద్ధగానే విన్నారు. కాని ఆయన చెప్పినట్లు మాత్రం జరగనివ్వలేదు.

రంగాగారు కొత్తగా తగిలించుకొని వచ్చినగాంధిస్టు రెక్కలలో ఒకటి అవిధంగా కత్తిరించబడింది. అయినా రాజకీయ పరిస్థితిపై తీర్మానం చర్చకు వచ్చినప్పుడు ఆయన ఇంకాఎగురుదామనే ప్రయత్నించాడు. పరస్పర విరుద్ధమైన వొంకర తిరుగుడు ఆర్గుమెంట్లతో గిరగిర తిరగడం మొదలెట్టాడు. షరతులులేని జాతీయ ప్రతిఘటనా విధానాన్ని ఆయన అంగీకరించలేడట: ప్రభుత్వాన్ని నమ్మి రైతులను ప్రాణాలర్పించమని కోరే బాధ్యత ఆయన వహించలేడట!! ఇదీ ఆయన ధోరణి. పోనీ జాతీయ ఐక్యతద్వారా జాతీయ ప్రభుత్వాన్ని నిర్మించుకుందామంటే అదీ ఆయనకు నచ్చదు. ఎందుకంటే అది ముస్లింలీగుకు లొంగిపోవడమేనట. రంగాగారంటే సామాన్యులా: ఆయన కమ్యూనిస్టుల మాదిరి కాదు. ఆయనకు కొన్ని నియమాలు (ప్రిన్సిపల్సు) వున్నాయి. మితవాద రాజాజీ యిచ్చే నినాదాలను ఆయన అంగీకరించడు. ఆయన పుట్టినప్పటినుంచీ అతి వాదియే: ఇదీ ఆయన పద్ధతి.

ఈ విధంగా కమిటీ మీటింగులో రంగా రెండు రోజులు కాలం వృధా చేశాడు. ఈ సమస్యపై కమ్యూనిస్టులు ఓటింగు పెడ్తే తాను అ॥ భా॥ కిసాన్ సభనుంచి రాజీనామాయిచ్చి అవతలికి పోతానని పుకారు బయలుదేర దీశాడు. పాపం: రంగాగారు ఈ అభిప్రాయ భేదాలు తనకీ కమ్యూనిస్టులకీ మధ్యనే వున్నాయను కుంటున్నాడు. అ॥ భా॥ కిసాన్ సభలో ఎవ్వరూ తనతో యేకీభవించడం లేదనే సంగతి గుర్తించడం లేదు. తాను వెంటబెట్టుకు తీసుకువచ్చిన ముగ్గురు ఆంధ్ర ప్రతినిధులు తప్ప ఇంకెవ్వరూ తనకు ఓటు యివ్వరని తెలియదు కాబోలు! నేనా మీటింగులో కూర్చున్నప్పుడు ఇందులాల్, బంకింబాబులు నా కాశ్చర్యం కలిగించారు. ఇందులాల్‌కు ఇంత యుక్తి తెలుసునని నేనిదివరకు అనుకోలేదు. బంకింబాబా ఒక రోమన్ సెనేటరులాగ వాదించాడు. ఈ వాదనలకు వ్యతిరేకంగా, ఒక పతిత దేశభక్తుడైన రంగా, మన జాతీయ ఆత్మగౌరవాన్ని, రక్షణను కించపరచే వాదనలు చేయడం నేను సహించలేకపోయాను. "బాబూ! నన్నీ కిసాన్ నాయకుల నుండి పోనివ్వండి! ఆ కిసాన్ ప్రజలమధ్య పడనివ్వండి!" అంటూ లేచిపోయాను.

రాజకీయ తీర్మానం

"నేడు భారతదేశ రైతులు, తమ దేశ గౌరవాన్ని, మానవత్వాన్ని, స్త్రీల గౌరవాన్ని అన్నిటికంటె యెక్కువగా దేశ స్వాతంత్ర్యాన్ని ఫాసిస్టు రాక్షసుల నుండి కాపాడుకోవాలి. ఇది వారిబాధ్యత.

"మన దేశ స్వాతంత్ర్యం కోసం, దేశ రక్షణకోసం సాగించే పోరాటంలో మనం ఒంటరిగాలేం. సోవియట్ రష్యా, చైనా, ఇతర అభివృద్ధికర ప్రజలతోను కలసి సాగించే పోరాటమే అది.

"జయప్రదమైన జాతీయ ప్రతిఘటన సాగించాలంటే, కాంగ్రెసు-లీగుఐక్యతతో కూడిన నిజమైన జాతీయప్రభుత్వం కేంద్రంలోను, రాష్ట్రాలలోను వెంటనే యేర్పడాలి.

మహా సభా భవనంలోకి వచ్చేసరికి నాకు ప్రాణం లేచివచ్చింది. 80 వేల మంది రైతులను మంత్రముగ్ధుల్ని చేసి కిసాన్ వాలంటీర్లు పాడే దేశ భక్తిని ప్రబోధించే గీతాలు ఒళ్ళు పులకరింపజేశాయి. అబ్బ! ఇంత జీవం ఉట్టిపడే రైతు ప్రజా సామాన్యానికి వ్యతిరేకంగా ఒక్కరంగా వ్యర్థ పదాడంబరంతో యెంత కాలం వృధా పుచ్చుతున్నాడు!

బిహటా కాన్ఫరెన్సు రైతులకు యుద్ధ సమయంలో అనుసరించవలసిన రాజకీయ పాలసీ నిచ్చింది. కాని ఆర్గనైజేషనల్ (నిర్మాణాత్మకమైన) కార్యక్రమం యివ్వలేకపోయింది.

బిహటా కాన్ఫరెన్సునుంచి కిసాన్ ఉద్యమంపైన వారి నాయకుడైన స్వామీజీ పైన అచంచల విశ్వాసంతో యింటికి వచ్చాను. రెండు వారాలలో, మూడు సంవత్సరాల నిర్బంధ విధానం క్రింద నలిగిపోయిన తరువాత 80 వేల మంది రైతులు ఒక్క కాన్ఫరెన్సుకు వచ్చారంటే జపాను ఫాసిస్టులను యీ దేశంలో అడుగు పెట్టనిస్తారా?

(7వ పేజీ తరువాయి)

బండ్లను రోజుకు 400 బండ్లు నష్టయి అయినాయి!

(2) విమానాశ్రయనిర్మాణం, పంటలు పండించే కృషికూడ జరుగునట్లు చేశాం, పంటల ప్రకారం రోజూ నూటికి 25 చొప్పున బండ్లు కట్టునట్లూ, తక్కినవి వ్యవసాయం చేసికొనునట్లు చేయగలిగాం

(3) ఏ ప్రాంతాల రైతులు ఆప్రాంతాలనుండి మాత్రమే తోలునట్లు ఏర్పాటు చేయించాం,

(4) బాడుగ తోలే ఎడ్ల నిమిత్తం పాకలు వేయించగలిగాం.

(5) బాడుగలు రూపాయికి అర్ధ ఎక్కువ చేయించాము. ఇపుడు బండికి రోజు 1 కి రు 4 మొదలు రు 6 వరకు గిట్టుతూంది.

(6) కొలతలు, డబ్బు బట్వాడా విషయంలో ఆలస్యం జరిగితే ప్రతిఫలం వచ్చునట్లు చేయగలిగాము.

పైవిధంగా పని చేయడం మూలాన ప్రజాయుద్ధ ప్రయత్నాలకూ, ప్రజల హక్కులకు ఏకకాలంలో ఎలా తోడ్పడగలమో ఆ రైతు సంఘ కామ్రేడ్స్ నిరూపించారు. కమ్యూనిష్టు వర్కరులను ప్రభుత్వం డబ్బుతో వశపరచుకోలేరని రుజువు చేయబడింది. ఇతర ప్రాంతాల కామ్రేడ్స్ అనుసరించాలసినఅనుభవాలివి,

రైల్వే కార్మికులలో ఎలా పనిచెయ్యాలి?

కామ్రేడ్, పోలేపెద్ది నరసింహమూర్తి

(గత సంచిక తరువాయి)

శాఖలు

మొత్తపు యూనియనంతా సజీవంగా నుండటం శాఖలయొక్క అనుదిన కార్యకలాపాన్ని బట్టి వుంటుంది. కాబట్టి శాఖలు తీవ్రంగా పని చేయాలంటే, టైమునంతా యూనియన్ పనికే వినియోగించే వారుండాలి. రైల్వే పనిలోనున్న వారు యూనియన్ పనిని పూర్తిగా కొనసాగించలేరు. అందుకని రైల్వేశాఖలలో వుద్యోగియులు కాని కార్మికోద్యమదృష్టి గల బయటివారిని ఆర్గనైజరుగా పెట్టుకొనవలెను. ఎప్పుడయితే మనం బయటివారిని యూనియన్ సాగుట కొరకు ఆర్గనైజరుగా నియమించామో, అప్పుడే అతను వుద్యోగి కాక పోయినప్పటికి యూనియన్‌లో భాగమగుతాడు. ఆశయాన్ని అంగీకరించి యూనియన్ పనికి పూనుకున్నప్పుడు యూనియన్ సభ్యులైన పనివారలతోపాటే అవుతాడు. ఆర్గనైజరుని మిగతా పనివారలనుంచి విడదీసి యూనియన్‌లో ఒకనిగా పరిగణించకపోవడమనేది ఆర్గనైజరు ప్రాధాన్యతను గుర్తించకపోవడ మవుతుంది. ఏ వుద్దేశముతోటి వారిని యూనియన్‌లోకి తీసుకుంటున్నామో వారికి యూనియన్ పనికి అవసరమైన స్వేచ్ఛ నివ్వకుండా కేవలం గుమాస్తాగా చూడటం వలన ఆ వుద్దేశ్యమే పోతున్నది.

బ్రాంచెస్ యొక్క ఆర్గనైజర్లు వారి వారి బ్రాంచెస్‌లో ప్రచారము కొరకు ప్రతి నెల పర్యటనము చేస్తుండాలి. గ్యాంగు సెక్షన్లలో మీటింగులు పెడుతుండాలి. స్టాఫ్ యెక్కువగా వుండే ముఖ్యమైన కేంద్రాలలో కూడా పనివారల మీటింగులను పెట్టుచుండ వలెను. ఆ మీటింగులలో ఆందోళనా పద్ధతులను గురించి చెప్పుచుండవలెను. ప్రచార సందర్భములో పనివారలయొక్క ఇబ్బందులను కనుక్కొనుచుండవలెను. బహిరంగ సభలే కాకుండా, గ్యాంగు గ్యాంగును కలుసుకుంటూ గ్రూపు మీటింగులను పెట్టుటద్వారా కూడ ప్రచారమును సాగించుచుండ వలెను. బ్రాంచెస్ వీలును బట్టి పనిలో ముందంజ వేసేవారిని ఆర్గనైజరుతోపాటు ప్రచారంమీద పంపిస్తుండవలెను.

ఇలా యూనియన్ పని నంతకూ ఆధారమైన ఆర్గనైజర్లు, పనివారలతో ఆదరణ యుక్తమైన అనుభవం గణించి యుంటారు కాబట్టి యూనియన్ పనిని అభివృద్ధిపరచే కార్యక్రమమును తయారు చేయుటలో తమ అనుభవాన్ని తోడు చేసుకుని సాయపడ కల్గుతారు. కాబట్టి బ్రాంచిని నడుపు కార్యనిర్వాహక వర్గంలోనికి వారిని సభ్యులుగా తీసుకోవడం అవసరం.

బ్రాంచెస్—రిప్రెజెంటేషన్ హక్కు

కొన్ని యూనియన్లకిచ్చిన రికగ్నిషనులో, వారు తమ ఇబ్బందులను గురించి ఏజెంటుకు కాదుకదా, జిల్లాఅధికార్లకు కూడా రిప్రజెంటు చేసుకునే హక్కు బ్రాంచెస్‌కులేదు. అలా రిప్రెజెంటు చేసుకోవాలంటే కేంద్ర కార్యనిర్వాహకవర్గం సమావేశం కావలసిందే. దీనివలన, యూనియన్ నిర్మాణానికి, తీరని దెబ్బ తగులుతుంది. ఈ నిషేధాన్ని తొలగించాలని ఆందోళన అవసరం.

బ్రాంచీల విధులు

బ్రాంచి కార్యనిర్వాహక వర్గాలు 15 రోజుల కొకసారి సమావేశమవుతూ వుండాలి. ఈ మీటింగులలో కార్యక్రమం నిర్ణయించుకోవడమే గాకుండా కార్యవర్గ సభ్యులు వారి వారి పనిని విభజించుకోవాలి. కార్యవర్గాలు బ్రాంచి రిపోర్టును ప్రతినెలా తప్పక కేంద్ర కార్యనిర్వాహకవర్గానికి పంపుతూ వుండాలి. రిపోర్టులో వుండవలసిన విషయాలు; ప్రచారం ఇబ్బందుల గూర్చిన ఆందోళన, అధికారుల విక్టిమైజేషన్ ప్రయత్నాలు, వాటిని ఎలా ఎదుర్కొన్నది, యూనియన్ నిర్మాణసమస్యలపై సూచనలు, సెక్షన్ డిపార్టుమెంటల్ కమిటీలు ఎలా పనిచేస్తున్నవి మొదలైన విషయాలు.

సెక్షనల్ కమిటీలు

బ్రాంచెస్‌లో ప్రతి సెక్షనులోను, డిపార్టుమెంటులోను సెక్షనల్ డిపార్టుమెంటల్ కమిటీలు స్థాపించాలి. వీటిద్వారా చురుకుగా పనిచేయించటం, పనివారల నందరిని యూనియన్ వర్కులోకి కూడ గట్టుకురావడం చేయగల్గుతాం. యూనియన్ నిర్మాణానికి నిజమైన పునాదులను వేయగల్గుతాం. ఈకమిటీలు 10 రోజుల కొకసారి సమావేశ మవుతూండాలి. ఓపెన్ లైనుమీది కమిటీలు నెల కొకసారి సమావేశపరుస్తూ వుండాలి. లైనులోని పనివారల నందరినీ సభ్యులుగా చేర్పించడం, వారి ఇబ్బందులను తెలుసుకొని బ్రాంచి కార్యనిర్వాహక వర్గాలకు తెలియజేయడం, బ్రాంచెస్ ప్రచురించే కరపత్రాలను వర్కర్లకు చదివి వినిపించడం, ఇబ్బందుల విషయమై పెట్టే జాయింటు పిటీషన్లపై సంతకాలు చేయించడం మొదలైన పనులు చేస్తూ వుండాలి.

ఆందోళన

ఆందోళన పెంపు చేయనిదే పనివారల హక్కులను అంగీకరించడానికి యజమానులు లొంగరారు. ఈ ఆందోళన చేయడం యెలా? వూరికే ఆందోళన చెయ్యాలి అంటే వారికి అర్థంకాదు. ఆ ఆందోళన యీ రూపంలో వుండాలని స్పష్టంగా చెప్పాలి. కేవలం వ్యక్తిగత మహజర్లే కాకుండా పనివారల యిబ్బందులమీద జాయింటు మహజర్లు యేజంటుకుగాని, రైల్వే బోర్డుకుగాని పంపుతూ వుండాలి. సెక్షన్ వారీగాను, డిపార్టుమెంటువారీగాను జిల్లా అధికారులవద్దకు డిప్యుటేషన్లు తీసుకెళ్ళుతూ వుండాలి. బహిరంగ సభలు, ప్రదర్శనాలు జరుపుతూ వుండాలి. కరపత్రాలు ప్రకటించాలి. వీటిద్వారా పనివారల హక్కులేమిటో, అధికారుల ప్రవర్తన యేమిటో మిగతా ప్రపంచానికి కూడ చాటగల్గుతాము. వర్కర్సులో కలయికతో పని చేయడం మూలాన ఐక్యత, వుత్సాహం పట్టుదల, ధైర్యం పెంపొందుతాయి. తమ బలాన్ని గుర్తించగల్గుతారు.

అధ్యయన తరగతులు

కార్మికోద్యమం యొక్క, రాజకీయ, సాంఘిక, ఆర్థిక స్వరూపాలు, యితర దేశాలలోని కార్మిక పోరాటాలు, కార్మికోద్యమానికి, స్వాతంత్ర్య పోరాటానికి గల సంబంధం. ప్రస్తుత ప్రజా యుద్ధములో కార్మికుల కర్తవ్యం మొదలైన విషయాలు, సిద్ధాంత రీత్యా పనివారలకు చెప్పి, వారి చైతన్యం పెంపొందించడానికి అధ్యయన తరగతులు నడపాలి.

వర్కు రిపోర్టు

బ్రాంచీల పని రిపోర్టును మూడు నెలల కొకసారి కరపత్రంగా ప్రకటించాలి, దీనివలన పనివారలు తమ బ్రాంచీలలో రోజువారీ కార్యకలాపం యెంతగా అభివృద్ధి చెందుతున్నదీ బ్రాంచీలు తమ యిబ్బందులను తొలగించడానికి యెంత కృషి చేస్తున్నదీ తెలుసుకో గలుగుతారు. అది వారిని ఉత్సాహపరుస్తుంది. కార్యరంగంలోకి యెక్కువమందిని తీసుకొని వస్తుంది.

ప్రతి యూనియను, పనివారల నందరిని కూడ గట్టుకొనివచ్చి, వారి హక్కులను సాధించే శక్తివంతమైన సాధనంగా పెంపొందాలంటే పైనిర్మాణ కార్యక్రమం అనుదినం ఆచరణలో పెట్టాలి. ఈ విధముగా కృషిచేస్తూ కార్యదీక్ష వహిస్తున్న కొద్ది అ॥భా॥ రైల్వే మెన్ ఫెడరేషన్‌న్ను కూడా కార్య రంగంలోకి తీసుకు రాగల్గుతాయి. ఈ నిర్మాణ కార్యక్రమాన్ని కేంద్ర కార్యనిర్వాహకవర్గాలు అంగీకరించకపోయినా ఈ కార్యక్రమం నచ్చిన బ్రాంచీలు పని చేయడం ప్రారంభిస్తే వెనుకబడివున్న మిగతా శాఖలు కూడ వుత్సాహంతో ఈ కార్యక్రమాన్ని అనుసరించడానికి పూనుకుంటాయి. అభివృద్ధి చెందుతాయి.

ఫాసిస్టు వ్యతిరేక ప్రజా ఉద్యమం

విశాఖపట్నం జిల్లా

విశాఖపట్నం జిల్లా రైతుసంఘం, విజయనగరం ఫాసిస్టు వ్యతిరేక ప్రచారక కేంద్రముల యాజమాన్యాన ఈనెల 4 వ తేదీ నుండి 10 వ తేదీవరకు జిల్లా అంతటా ఫాసిస్టు వ్యతిరేకప్రచారం జరిగింది. విజయనగరం, పర్లాకిమిడి, కళింగపట్నం, పలాస ఇంకా ఇతరచోట్ల సభలు జరిగాయి.

తూ॥ గో॥ జిల్లా

తూ॥ గో॥ జిల్లా వాలంటీర్ బ్రిగేడ్, జిల్లా విద్యార్థిసంఘాల యాజమాన్యాన రాజమండ్రిలో జూన్ 21 వ తేదీ నుండి 30 వ తేదివరకు, ఫాసిస్టు వ్యతిరేక వాలంటీరు శిక్షణాతరగతులు జరిగాయి. జిల్లా అంతటా తిరిగి వాలంటీర్లను తయారుచేయగల అధ్యాపకులకు ట్రైనింగు ఇవ్వడమే దీని ఉద్దేశం. తరగతులలో జిల్లాలోని వివిధప్రాంతాల నుండి 31 మంది విద్యార్థులుగా చేర్చుకోబడ్డారు.

ఎ. ఆర్. పి. వార్డనుల విధులను గురించీ, ఫాసిజం, యిప్పటి ఫాసిస్టు వ్యతిరేక ప్రజా యుద్ధంలో మన కర్తవ్యం, సోవియట్, చైనా దేశాల గెరిల్లాలను గురించీ, పాఠాలు చెప్పబడ్డాయి. ఈత, సైకిలింగు, పరుగెత్తుట, యెత్తు, దూరం దూకుట మొదలైనవి, గస్తీ, స్ట్రెచరు డ్రిల్లు, కట్లు కట్టుట, ప్రథమ చికిత్స ఇవే నేర్పబడ్డాయి. పాఠశాలను ముగించేటప్పుడు విద్యార్థులు ప్రజలలో సాగించవలసిన కార్యక్రమం వివరించబడింది.

అంతా అయిపోయి వెళ్ళుచుండగా కామ్రేడ్ జి. లక్ష్మణరావును అరెస్టుచేసి వదలివేశారు, కారణం తెలియదు.

జూన్ 20 వ తేది రాత్రి జిల్లా కలెక్టరు, మిలిటరీ డ్రిల్లు చెప్పకూడదని ఆర్డరు జారీ చేశారు. గవర్నమెంటు ఎ. ఆర్. పి. శిక్షణ యిస్తామని వాగ్దానం చేసికూడా తరువాత నిరాకరించారు.

• • •

19-6-42 తేదీని రాజోలు తాలూకా గుడిమెళ్ళంక గ్రామంలో తాలూకా ఫాసిస్టు మహాసభ జరిగింది. 100 మంది ప్రతినిధులు వచ్చారు. 1500 మందితో వూరేగింపు, బహిరంగసభ జరిగాయి. ఫాసిజం బొమ్మ తగులబెట్టబడింది.

• • •

ది 2-7-42 తేదీని మండపేటలో ఫాసిస్టు వ్యతిరేక వూరేగింపు బహిరంగ సభ జరిగాయి.

ప॥ గో॥ జిల్లా

28—6—42 తేదీని చింతలపూడి తాలూకా ఫాసిస్టు వ్యతిరేక మహాసభ జరిగింది, రాత్రి ప్రజాయుద్ధాన్ని గురించి డక్కీ కథ చెప్పబడింది. చాలమందిని ఆకర్షించింది.

కృష్ణా జిల్లా

వెంట్రప్రగడ ఫిర్కాలో ఫాసిస్టు వ్యతిరేక దళంవారు 15 రోజులు (జూన్ నెలలో) 36 గ్రామాలలోను, పల్లెలలోను ప్రచారం గావించారు, చిత్రవిచిత్ర వేషాలతో ప్రజలను ఆకర్షించి వారికి ఫాసిస్టు వ్యతిరేక భావాలు బాగా బోధించారు. ఈ 36 గ్రామాలలోను 4050 మంది ప్రజలు (వారిలో 670 స్త్రీలు) పాల్గొన్నారు.

రెండవ దళం ఒకవారం రోజులు 7 గ్రామాలలో ప్రచారం చేసింది. 1500 మంది ప్రజలు పాల్గొన్నారు,

ది 5-7-42 తేదీని బెజవాడ రైల్వే కార్మికులు ఫాసిష్టువ్యతిరేకసభ జరిపారు. ఫాసిజంక్రింద కార్మికులస్థితిని గురించీ, ప్రస్తుతఫాసిష్టు వ్యతిరేక ప్రజాయుద్ధంలో రైల్వే కార్మికుల కర్తవ్యాన్ని గురించి ప్రబోధించబడింది.

బంజరుభూముల సమస్య

వ్యవసాయ తరుణం యింకొక మాసం రోజులతో పోతుంది. రైతు సేవకులంతా అశ్రద్ధగా చేతులు ముడుచుకొని కూర్చొని ప్రభుత్వ ప్రకటనవల్ల బీదరైతులకు, కూలీలకు కలిగేటట్లు చేయవలసిన ఫలితాన్ని కలుగ జేయకపోవడమే గాకుండా ఆహారసామగ్రులు అధికోత్పత్తి కార్యక్రమానికి కూడా భంగం కలుగజేసినవార మవుతున్నాం. అందువల్ల వెంటనే పని ప్రారంభించి, బంజరుభూము లలో యీ సంవత్సరమే పంట పండించేటట్లు చూడవలసిన ప్రధాన బాధ్యత రైతువర్కర్లం దరిపైనా వున్నది. కాబట్టి తాలూకా సంఘా లన్నీ యీ దిగువ కార్యక్రమం ప్రకారం పనిజేయాలి.

గవర్నమెంటు గ్రామాలలో గల బంజరు భూముల నన్నింటినీ, అవి ఏ గ్రామాలలో వున్నవో, ఎంతెంతవి స్త్రీష్ణము గలిగియున్నవో వివరంగా లెక్కలు తయారుజేసుకోవాలి. నెంబర్లు లభ్యమైతేవేయాలి. లేకపోతే చుట్టూ గల సరిహద్దులనువేసి, బీదరైతులతోనున్నూ కూలీలతోనున్నూ పిటీషన్లు జిల్లాకలెక్టరుకు సదరు భూమిని యిప్పించవలసినదిగా పెట్టిం చాలి. కాపీ ఒకటి రైతుసంఘానికి పంపాలి. అట్లా కోరే బంజరుభూములు అక్కడక్కడ చిన్న ఖండాలుగా, (అనగా య. 5 లకు మిం చకుండా) వున్నవైనా యుండాలి. ఆ భూములు పల్లపు సాగుకు పనికివచ్చేవైతే P. W. D. వారికి నీరు యిప్పించవలసినదిగా పిటీషన్లు పెట్టించాలి. వాటి కాపీలుకూడా రైతుసంఘా నికి పంపాలి.

జమీందారీ ఏరియాలలో A రిజిష్టరు దాఖ లాభూములు అనగా పుంతలు, డొంకలు, పోరంబోకులు, శ్మశానాలు, మందఖండాలు, పూడిపోయిన చెరువులు, గ్రామతోపులు వగైరాలు వుంటవి. వాటి విషయమై వర్కర్లు చాల జాగ్రత్తగా ప్రవర్తించాలి. తాము బీదల కిప్పించే భూములు, గ్రామస్థుల కవుసరమైన డొంకలు, చెరువులు, శ్మశానాలు, రహదార్లు, మురుగుకోడులుగా వుండరాదు. అప్పటప్పట రహదారులు వగైరాలు పోను కొన్ని యకర ములభూములు గ్రామస్థులకు యిబ్బంది గలి గించనివి వుంటవి. వాటి విషయంలోకూడా పై సేరాలో జెప్పినట్లే పిటీషన్లు పెట్టించాలి. లెక్కలుకూడా స్వీకరించాలి.

జమీందారీ గ్రామాలలోని బంజర్లు జమీం దారులకే హక్కుగలిగి వుంటవి. అటువంటి భూములను సాగుకు యిప్పించవలసినదిగా జమీందారులకున్నూ, జమీందార్లు ఆ భూము లను యిచ్చేటట్లుగా వత్తిడి చేయవలసినదని కలెక్టరుకున్నూ పిటీషన్లు పెట్టించాలి, కాపీలు రైతుసంఘానికి పంపాలి. ఈ సంబంధమైన భూములకు ప్రభుత్వ ప్రకటన వర్తించక పోయినా మనం ప్రభుత్వంద్వారా జమీందారు లను వత్తిడిజేయుటకు పనికివస్తవి. ఈభూము లవిషయంలో కూడా లెక్కలు సేకరించాలి.

పై తరగతుల భూములలో వేటిలోనికైనా ప్రభుత్వం అనుమతించవలసినచోట ప్రభు త్వమూ, జమీందారు అనుమతించవలసినచోట జమీందారున్నూ, అనుమతిస్తేనేగాని భూము లలో ప్రవేశించగూడదు.

ఈ భూములను బీదల కిప్పించుటలో రైతులు అడ్డమువస్తే వర్కర్లు వారికి నచ్చ జెప్పి ఘర్షణలేకుండానూ, వత గ్రామ ఏరి యాలోని కూలీలు సంపాదించుకొంటున్న భూ ములకు ఇంకొక గ్రామకూలీలు పోటీ రాకుండానూ సర్దుబాటు జేస్తూ పనిజేయాలి.

ముక్కామల నాగభూషణం,
కృ॥ జి॥ రైతుసంఘ అధ్యక్షుడు

బంజరుభూములు-పేదరైతులు

మదరాసు ప్రభుత్వం యుద్ధసమయంలో ఎక్కువ ఆహార పదార్థములను ఉత్పత్తి చేయించు తలంపుతో రాష్ట్రములో సాగుకు లాకి అయిన భూములను, రైల్వే పోరంబోకలను, సాగుచేసుకొనుటకు ప్రజలకు యివ్వవలసినదిగా ఆర్డర్లు జారీచేసియున్నవి.

ఆ వుత్తర్వననుసరించి భీమవరం తాలూకాలోని (1) కల్వపూడి, (2) దొడ్డనపూడి, (3) కాళ్ళ, (4) బొండాడ గ్రామాదులలో సాగుకు లాకి అయిన భూమి షుమారు 4600 య॥ లు గలదు. అందులో కొంత భాగము యింజన్ సాగుకు వీలగును. కొంత భాగము మురుగునీటికి సాగు అగును. ముర్గ నీటికి సాగు అగు భూములను అయా గ్రామ ములలోని పొలంలేని బీదరైతులు సాగు చేసుకొనుచూ వుండటము, ప్రభుత్వం సినార్టీ లను విధించటము, వారు, పశువులను నగ లను, కొద్దిగావున్న స్వంతభూములను అమ్మి పన్నులు చెల్లించటము, చాల కాలంనుంచి జరుగుతూవుంది.

స్థానికాధికారులు ఈ పొలములు తాత్కాలి కముగా 3 సం॥ రములకు యిచ్చుటలో ఆ యా గ్రామాలలోని బీదరైతులకు షుమారు 1250 యకరములున్నూ, పెద్దరైతులకు, పొరుగూరువారికి షుమారు 2700 యకర ములు యిచ్చి వుండిరి. బీదరైతులకు యిచ్చి నచో వ్యవసాయము చేయజాలరనిన్ని, వారికి పెట్టుబడులు దొరకవనిన్నీ, చెబుతూ పెద్ద భూస్వాములకు వందలాది యకరములు యిచ్చియున్నారు. యిదివరకునుంచి అపొల ములు సాగుచేస్తూ సినార్టీలు చెల్లించుచూ వస్తు వున్న బీదరైతులకు యివ్వక ఆ భూమినికూడ పెద్దరైతులకు యిచ్చియున్నారు. పెద్ద భూస్వా ములు ఆ భూములను స్వంతముగా చేయక యితరులకు పాలుకు యిచ్చియున్నారు.

ఈ విధముగా ప్రభుత్వము చేయుటవల్ల ప్రజలలో ప్రభుత్వముమీద అసంతృప్తి పె రిగి పోవుచున్నది. యికనైనను అట్టి అర్డర్లు రద్దుచేయించి ప్రజల సానుభూతిని సంపాదిం చుచూ, ఫాసిస్టు వ్యతిరేక పోరాటమును బల పరచు పనులు చేయుచుండ వలసినదిగా ప్రభు త్వము స్థానికాధికారులకు ఉత్తర్వులు యివ్వ వలసినదిగా కోరుచున్నాను.

కృ. వెంకటేశ్వరరావు.

★ ★ ★ ★ ★

8-7-42 న యేలూరుగ్రామ (నర్సారావుపేట తాలూకా) వ్యవసాయకూలీ సంఘ ఆధి వత్యాన 300 మంది అన్ని వర్గాలకు చెందిన కూలీలు: "బంజరు భూములన్నీ కూలీలకే సాగుకివ్వాలి" అను నినాదముతో వూరేగింపు బయలుదేరి చావిలో బహిరంగసభ జరిపారు. షుమారు 600 మంది సభకు హాజరయ్యారు. కామ్రేడ్ టి. కృష్ణమూర్తిగారు కూలీసంఘాల యాలను గురించి మాట్లాడుచూ కలెక్టరుగారు కూలీలకు సాగుకు యిచ్చిన బంజరుభూముల విషయమై రైతులెవరు అడ్డుపెట్టరాదనీ, వారి పూర్తి సానుభూతిని కూలీలపై చూపుచూ వారి కన్నివిధాల చేయూత నియ్యవలసినదిగా కోరిరి. సభకువచ్చిన రైతుసోదరులంతా తమ సానుభూతిని ప్రకటిస్తూ అన్నివిధాలా చేయూత నిస్తామని మాటయిచ్చిరి. "జపాను ఫాసి జాన్ని యెదిరించాలంటే జాతి ఐక్యత కావాలి" అను నినాదముతో సభ పూర్తిచేయబడింది.

కరణం రంగారావు.

దివితాలూకా రైతుసంఘం

ది 2-7-42 తారీఖున చల్లపల్లి రాదారి బంగాళలో సా॥ 3 గం॥లకు శ్రీ కాకర్ల చంద్ర శేఖరరావుగారి అధ్యక్షతను దివితాలూకా రైతుసంఘం జనరల్‌బాడీసమావేశము జరిగి ఈ క్రిందితీర్మానములు ఆమోదించబడినవి.

(1) ఈ యుద్ధసమయములో ఆహారదినుసులను ఎక్కువ ఉత్పత్తి చేయుటకు ప్రభుత్వమువారు శిస్తులేకుండా బంజరుభూములను బీదరైతులకు రైతుకూలీలకు సాగుచేయుటకు ఉత్తర్వు చేసియుండిరి. ఈ ప్రకటనయందు ఎస్టేటులోనున్న బంజరుల విషయమై విమర్శగా ప్రకటించకపోవడం చిక్కుగావుంది. ఎస్టేటులో నున్న బంజరు భూములనుకూడ ఆహారదినుసులను ఎక్కువ ఉత్పత్తిచేయుటకు సాగుకు ప్రకటన చేయవలసినదిగా ప్రభుత్వమువారిని ఈ సభవారు కోరుచున్నారు. ఈ తీర్మానాన్ని ఆచరణలో పెట్టుటకు ప్రతి గ్రామసంఘము సభలు జరిపి అర్జీలు తీసుకొని కలెక్టరుకు పత్రికలకు సంఘాలకు పంపగోరుచున్నాము. కలెక్టరువద్దకు తాలూకా రైతుసంఘమువారు రాయబారము వెళ్లుటకు కోరడమైనది.

(2) ప్రస్తుతము చల్లపల్లి ఎస్టేటులోనున్న A రిజిష్టరు దాఖలా భూములను వ్యవసాయ కూలీలకు సాగుచేయుటకు కృషిసల్పుచున్న వ్యవసాయ కూలీలను మంగళాపురం శివారు ముత్రాసుపాలెం కూలీలు సాగుచేసుకొంటున్న భూమినుండి తొలగించుటకు కూలీలను, జిల్లా వ్యవసాయకూలీఅర్గనైజరుగారైన శ్రీచల్లపల్లి నారాయణరావుగారిని అరెస్టు చేసినందులకు పోలీసువారి చర్యలను ఈ సభవారు గర్హిస్తున్నారు. ప్రస్తుతము చల్లపల్లి మంగళాపురం కూలీలకు ఏర్పడిన ఈ క్లిష్టపరిస్థితులలో అన్ని విధాల తోడ్పడుటకు డిఫెన్సుకమిటీ ప్రచారక దళములను నిర్ణయించడమైనది.

కంఠంనేని గోపాలరావు
ది. తా. రై. సంఘ కార్యదర్శి.

రైతునాయకుల అరెస్టు

బర్మాకాందిశీకుల రక్షణయాత్ర సందర్భములో గత ఏప్రియల్ నెలలో అరెస్టుచేయబడిన విశాఖపట్టణజిల్లా రైతు నాయకుడైన తరిణి ఆచారిగారిపై యుద్ధవ్యతిరేక ఉపన్యాసాలిచ్చారని డిఫెన్సురూల్సు క్రింద కేసుపెట్టి 18 నెలలు శిక్ష (శ్రీకాకుళం కలెక్టరుగారు) విధించారు.

చీకటి ఎస్టేటు (విశాఖ పట్టణం జిల్లా) తలతం పర ముఠారైతు నాయకుడైన బి. నీలాంబరంగారిని ఈ నెల 4 వ తేదీని అరెస్టు చేసి శ్రీకాకుళం సబ్ జైలుకు తీసుకొని వెళ్లినట్లు తెలుస్తూంది.

గుంటూరుజిల్లా వ్యవసాయ కూలీలకు హెచ్చరిక

జులై 20 తేదీ ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టరుగారు వ్యవసాయకూలీసంఘ తరఫున మన యిబ్బందులను తెలుసుకొనుటకు అంగీకరించారు. జిల్లాలోని వ్యవసాయ కూలీలందరు, తమతమ గ్రామాలకు ప్రచారం నిమిత్తం వచ్చిన సోదరులకు తమ యిబ్బందులను తెలిపి, యీ దిగువ విషయాలమీద పూర్తి వివరాలు వారికి తెలియజేయండి.

(1) ప్రస్తుత యుద్ధసమయంలో పంట అభివృద్ధికోసం మద్రాస్ ప్రభుత్వం సాగు చేసుకోమని బంజరుభూమిని ఆక్రమించుకో మన్నది. ఆ భూమిని వ్యవసాయ కూలీలకు అందుబాటు కానీయకుండా జిల్లాలో ఎక్కడెక్కడ ఏఏ ఆటంకాలున్నాయో, సకారణంగా తగిన ఆధారాలు చూపెట్టండి.

(2) చిల్లరవస్తువులు విపరీతమైన ధరలు పెంచి అమ్మకచోట్ల గవర్నమెంటు నిర్ణయించిన ధరలకు గ్రామాలలో అమ్మేధరలకు ఉన్న తేడాకో వస్తువులుకూడా అందక అగచాట్లు పడుచున్న వారందరు సరసంగా వస్తువులు అందుబాటు కావాలంటే ప్రభుత్వాన్ని కో-ఆపరేటివ్ స్టోర్సు పెట్టించమని ఆందోళన చెయ్యండి.

ఈ రెండు విషయాలు, ఇంకా అందరికి సంబంధించిన చెరువులు, డొంకలు, పోరంబోకలు వగయిరా వాటిని కలిపి మహజరుగా వ్రాయించి సంతకాలు విరివిగా పెట్టించి పంపాలి. రాయబారంవారు 19 తేది ఉదయం 8 గంటలకు గుంటూరుకు రావలయును.

యస్. వి. మల్లికార్జునశర్మ,
కార్యదర్శి,
గుం॥ జి॥ వ్యవసాయకూలీసంఘం,

బర్మా కాందిశీకులకు పని

గత ఏప్రిల్ నెలనుండి విశాఖపట్టణంజిల్లా రైతుసంఘం చేయుచున్న ఆందోళన ఫలితంగా 5 వేల మంది బర్మాకాందిశీకులకు, ప్రయాణ ఖర్చులు భరించు కుంటూ పురుషునికి 0-12-0 స్త్రీకి 0-6-0 చొ॥ కూలీలుగా సింహాచలం విమానాశ్రయంలో పని యిచ్చారు.

గమనిక

హైదరాబాద్, సికింద్రాబాద్ పట్టణాలకు శ్రీ కె. యస్. భూషణరావు, (ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రభ పత్రికల ఏజెంటు)గారిని "ప్రజాశక్తి" ఏజెంటుగా నియమించాము.

—మేనేజరు.

ప్రజాయుద్ధకృషికి

ప్రజల సహకారం పొందే మార్గం

'కె.' అనే ఆంధ్ర ప్రాంతంలో ఒక విమానాశ్రయం నిర్మించ బడుతూంది. దానికి కంకర, రబ్బీసు, ఇసుక, ఇటుక, సిమెంటు వగైరా సరఫరా కావాలి. చుట్టూతా గ్రామాలనుండి రైతుల బండ్లు యీ సామాగ్రిని విమానాశ్రయానికి చేర్చాలి.

14-6-42 తేదీన రైతులు తమ బండ్లను విమానాశ్రయానికి తోలుకు రావాలని, అలా తోలుకు రాకపోతే 15-7-42 తేదీన బండ్లన్నిటినీ ప్రభుత్వం వశంచేసుకుంటుందనీ దండోరా వేయించబడింది. వెంటనే రైతులు తాలూకా రైతుసంఘానికి పరుగెత్తు కొచ్చారు, వర్షాలు పడేవరకు తాము బండ్లు కడతామనీ తరువాత దుక్కులు దున్నుకోవలసి వుంటుందిగాన బండ్లు కట్టలేమనీ తెలియ చేశారు.

రైతు సంఘ ప్రతినిధులు వెంటనే డిప్యూటీ కలెక్టరును కలసికొన్నారు. మాగాణి దుక్కులున్న సమయంలో మెరక వూళ్ళవారు బండ్లు కడతారనీ, వర్షాలు వచ్చి మెరక దుక్కులున్నపుడు మాగాణి గ్రామాల రైతులు బండ్లు కడతారనీ, పంటలు పండించుటా, విమానాశ్రయ నిర్మాణము రెండూ యుద్ధకృషికి అవసరమేగాన రెండూ సక్రమంగా జరిగేలా చేయాలని సూచించాము. కలెక్టరు అందుకు అంగీకరించారు. రోజుకు 300 బండ్లు చొప్పున కావాలని కోరాడు.

ఇంతలో వర్షాలు పడ్డాయి. పల్లపు గ్రామాలు దుక్కులు పూర్తిగాలేదు. మెరక దుక్కులు ప్రారంభమయ్యాయి. అందుచే రైతులు పొలంపనిలోపడి బండ్లు కట్టలేదు. విమానాశ్రయ నిర్మాణం నిలచి పోయింది.

ప్రభుత్వోద్యోగులు మండిపడుతూ తమకు మొత్తం25గ్రామాలనుండిరోజుకు 6000 బండ్ల సామానులు తోలాలని ఉత్తరువు చేసారు. కాని దుక్కులలో నిమగ్నులైవున్న రైతులు బండ్లు కట్టలేక పోయారు. ఉద్యోగులు నిరంకుశముగా డిఫెన్సు అఫ్ ఇండియా ఆక్టు 82 సెక్షన్ 2 సబ్‌సెక్షన్ క్రింద పోలీసులద్వారా రైతులకు నోటీసు చేసారు.

దీనితో రైతులలో ఆందోళన బయలుదేరింది. తాలుకా రైతు సంఘ కార్యదర్శి నాయకత్వాన 400 రైతులు తాసీల్దారును (స్పెషల్ ఆఫీసుకు) వర్కు ఏజెంటును కలసికొన్నారు, గ్రామాలలో వున్న బండ్లలో నూటికి 25 మాత్రం రోజూ కట్టాలనీ, తక్కినవి వ్యవసాయంచేసికో వచ్చుననీ అంగీకరించబడింది. అనగా గ్రామంలో బండ్లన్నీ 4 రోజులు వ్యవసాయ పని చేసికొంటే 1 రోజు విమానాశ్రయపని చేయడానికి వంతులుప్రకారం నిర్ణయించబడింది. ఏ గ్రామానికి సమీపంలో వున్న 'క్వారీ' నుండి ఆ గ్రామం వారు తోలునట్లు కూడా అంగీకరించ బడింది.

కాని ఆదినమే డిప్యూటీ కలెక్టరును తాలూకా కార్యదర్శి కలసికొన్నపుడు, రైతు సంఘం షరతులను పెట్టడమే గాని ఏమీ పని చేయించ లేదని ఆక్షేపించాడు. కార్యదర్శి తమకు పంటలు పండించుటా, విమానాశ్రయ నిర్మాణమూ రెండు అవుసర మేననీ, రైతులయిబ్బందులను కనుగొని సరిగా తీర్చినపుడే, ఎక్కువ కృషి జరుగుతుందనీ, బెదిరింపుల వలన పని కుంటుపడుతుందనీ స్పష్టంగా తెలియజేశాడు.

తదుపరి రైతులు జిల్లా కలెక్టరు దగ్గరకు రాయబారం వెళ్ళారు. వారు కార్యదర్శి సూచనలు సబబైనవేనని అంగీకరించారు. రైతు సంఘ సలహా ప్రకారం చేయమని ఉద్యోగులకు చెప్పారు. జూన్ 30 వ తేదీ 'ఎ' అనే గ్రామంలో 22 గ్రామాల ప్రతి నిధులు సమావేశమైనారు. అన్ని గ్రామాల బండ్ల లిష్టు తయారు చేయబడి రైతుల కోర్కెలు తయారు చేయబడ్డాయి, జిల్లా రైతు సంఘాధ్యక్షుడు, తాలూకా కార్యదర్శి వగైరా జిల్లా కలెక్టరును జులై 1 తేదీ కలసికొన్నారు (1) వానలు కురిస్తే దారిలేని గ్రామాలను బండ్లు కట్టమని ఒత్తిడి చేయకుండుటకు (2) బాడుగను పెంపుచేయడానికి (3) బాడుగ బండ్ల ఎడ్లకు వర్షాలలో సౌకర్యం నిమిత్తం 200 జతలు నివసించడానికి పాకలు వేయించడానికి కలెక్టరుగారు అంగీకరించారు.

'ఎం' ఆనే క్వారీ నుండి తోలే బండ్లవారు లాట్లను లెఖ్కవేసే గుమాస్తా సరిగా కొలవడం లేదని తగవు పడ్డారు. తాలూకా కార్యదర్శి ఏజెంటును కలసికొనగా, అగ్రామ యువకునే ఒకరిని 20 రు జీతంపై ఆ గుమాస్తా స్థానంలో నియమించారు.

దరిమిలా రెండు రోజులు వర్షాలుపడి రైతులు బండ్లు కట్టలేదు. వెంటనే స్పెషల్ తహసీల్దార్ తాలూకా కార్యదర్శిని కలసికొని, "మీరు వూరుకుంటే బండ్లు సప్లయికావు. ఒకకారు యిస్తాము. దానిపై తిరిగి సప్లయి చేయించమని కోరాడు. కార్యదర్శి ప్రభుత్వ కారులో తిరిగితే ప్రజల ప్రభుత్వ ఏజెంటను కొంటారని చెప్పి నిరాకరించాడు. తన సైకిలుపైనే తిరుగుతూ రైతులచే యథాప్రకారం బడ్లు సప్లయి చేయించాడు. అదే విధంగా వర్క్సు ఏజెంటు ఒకసారి నెల కింతని జీతమిస్తామనీ, రైతుసంఘ ఆఫీసుకు ఒక షెడ్ యిస్తామనీ దానిలో పెట్టుకోవలసిందనీ చెప్పాడు. కార్యదర్శి ఖచ్చితంగా తాము డబ్బు పుచ్చుకోమనీ, ప్రజాయుద్ధ కృషికి తోడ్పడటం, రైతుల యిబ్బందులను తొలగించి హృదయపూర్వక సహకారం సంపాదించడం తమ విధి అని తెలియజేశాడు.

ఫలితాలు

(1) నిర్బంధం లేకుండా చేయగలిగాము. అవసరమైన (మిగతా 4 పేజీలో)

దక్షిణభారత

విద్యార్థి కన్వెన్షన్— దేశరక్షణ మహాసభ

జులై 4 వ తేదీ ఉదయం 8 గంటలకు 1000 మంది విద్యార్థులతో ఫాసిస్టు ప్రతికూల ప్రజాయుద్ధస్వాతంత్ర్య సమర నినాదాలతో మిన్నుముట్టుతూ ఊరేగింపు బయలుదేరింది. 9 గంటలకు మోహన్ కుమారమంగళం విద్యార్థిజెండాను ప్రతిష్ఠాపన జేసినాడు.

సినిమాహాలులో 11 గంటలకు మహాసభ ప్రారంభమైనది. విద్యార్థి ప్రతినిధులు 400 మంది ఆంధ్ర, తమిళ, కేరళ, తిరువాన్కూర్ నుండి వచ్చారు. ఫాసిస్టులను పాతిపెట్టాలి, భారత భూమిని కాపాడాలి, జాతీయ సమ్మేళనాన్ని సాధించాలి, జాతీయప్రభుత్వం స్థాపించాలి అనే నినాదాలతో హాలు మారుమ్రోగింది. ఆంధ్ర, తమిళ, కేరళ ఫాసిష్టు ప్రతికూల స్వాతంత్ర్యసమరగీతాలు ప్రజలను ఆవేశపరచినాయి. లెనిన్ ఉద్బోధచేస్తున్న ఒక చిత్రపటం సభాపీఠంపై అలంకరించబడింది. విడుదలైన విద్యార్థులకు పార్వతి కుమారమంగళం సభికులకు పరిచయం జేసింది.

మహాసభకు అధ్యక్షత వహించిన కళ్యాణ క్రిష్టన్ అధ్యక్షోపన్యాసం సారాంశమిది. సంయుక్త జాతుల ప్రజలు ఫాసిష్టు ఆక్రమిత ప్రజలు, సోవియట్ నాయకత్వాన సాగించే యీ యుద్ధం ప్రజాయుద్ధం. ఈ యుద్ధం ప్రపంచ ప్రజల విముక్తి పోరాటంగా సాగించినప్పుడే విజయం ప్రజలకు లభించుతుంది అందుచే భారత ప్రజలు యీ యుద్ధంలో జయం పొందుటద్వారానే జాతీయ విముక్తిని పొందగలరు. భారతదేశం ఫాసిష్టు ప్రమాదంలో పడనున్నది. దేశరక్షణ సమస్యపై జాతీయప్రతిఘటనను పెంపొందించాలి. జాతీయ ఐక్యతను, కాంగ్రెసు ముస్లింలీగు ఐక్యత కొరకు సర్వవిధాల పాటుపడాలి. జాతీయ ప్రతిఘటనా ఉద్యమాన్ని, జాతీయ సమ్మేళనాన్ని పెంపొందించుచు, ప్రజాశక్తిని సంఘటితపరచి, విచ్ఛిన్నమయ్యే బ్రిటిష్ సామ్రాజ్యవాదం నుండి రాజ్యాధికారాన్ని హస్తగతం జేసికొని జాతీయప్రభుత్వాన్ని స్థాపించాలి; పవిత్ర భారతభూమిని జయప్రదంగా రక్షించుటకు విద్యార్థులంతా సాగిరావాలి. ఫాసిజాన్ని నిర్మూలించాలి. మన ప్రాచీన విజ్ఞాన సాంప్రదాయాన్ని, గౌరవాన్ని నిలబెట్టండి ఏబది సంవత్సరాలుగా స్వాతంత్ర్య పోరాటంలో మనం ధారవోసిన త్యాగాన్ని మన పవిత్ర ఆశయాలను మంటలో కలసిపోకుండా కాపాడవలసిన పవిత్రసమయం ఆసన్నమైంది."

తర్వాత విద్యార్థి డిటెన్యూల తరఫున బాలదండాయుధం పువన్యసించినారు.

4-5 తేదీలలో 4 పర్యాయములు విషయనిర్ణయ సభ సమావేశమైంది. డిల్లీ మహాసభలో ప్యాసు చేయబడిన తీర్మానాలను వివిధరాష్ట్ర ప్రతినిధులు తమ అనుభవాలతో చక్కగా చర్చించిరి. చేయవసిన కార్యకలాపాన్ని చర్చల ద్వారా ప్రతినిధులు గ్రహించారు. కామ్రేడ్ లతీఫ్ విముక్తి పోరాట తీర్మానాన్ని ప్రవేశపెట్టినారని మోహన్ కుమారమంగళం 'జాతీయరక్షణ యుద్ధం' అనే తీర్మానాన్ని ప్రతిపాదించుచు, యుద్ధ ప్రయత్నాలను విద్యార్థుల దృక్పథాన్ని స్పష్టీకరించాడు. భారతదేశ రక్షణకు జాతీయఐక్యతను బలపరచే యుద్ధప్రయత్నాలకు తోడ్పడాలి. జాతీయ ఐక్యతను విచ్ఛిన్నం జేసి నేషనల్ వార్ ఫ్రంటులో విద్యార్థులు జేరకూడదు. భారత దేశ రక్షణకు తోడ్పడే వైమానిక దాడి రక్షణ కృషిని; సైన్యాన్ని బలపరచాలి. ప్రజలకు సైన్యానికి మధ్యనున్న అఖాతాన్ని పూడ్చుటకు యత్నించాలి. జయప్రదమైన దేశ రక్షణకు జాతీయ ఐక్యత అత్యవసరం. భారత దేశంలోనున్న వివిధజాతుల మధ్య ఐక్యతను, ప్రతి జాతియొక్క స్వయం నిర్ణయాధికారహక్కును, అఖిల భారత ఫెడరల్ యూనియన్ నుండి విడిపోయే హక్కును గుర్తించుట ద్వారానే సాధించగలం.

ఈ భిన్న జాతి సమస్యను ఆధారంగా చేసికొని జిన్నా మొదలగు వారు సక్రమమైన జాతి సమస్యకు మత సాంఘిక రూపాన్ని యిస్తున్నారు. దీనికి నిదర్శనం పాకిస్తాన్ అందుచే చారిత్రంగా ఏర్పడి పరిణామంచెంది, ఒకేభాష, భూభాగం, ఆర్థిక జీవితం సంస్కృతి కలిగి నిలకడ గల ప్రజల కూటమితో కూడిన ప్రతిజాతి స్వయం నిర్ణయాధికార హక్కును గుర్తించుటద్వారా కాంగ్రెసు ముస్లింలీగుల మధ్య ఐక్యత ఏర్పడగలదు.

విద్యార్థుల యుద్ధకాలపు కోర్కెలు, ఆర్గనైజేషను ప్రాంతాలను ఖాళీచేయడం మీద తీర్మానాలు చేయబడినాయి. విద్యార్థులకు విద్యాలయాలలో వైమానిక దాడి రక్షణ శిక్షణ, ప్రథమ చికిత్స ఉచిత నిర్బంధ సైనిక శిక్షణ యివ్వాలని తీర్మానించిరి. తర్వాత విద్యాలయాధికారుల నిర్బంధ విధానాన్ని తీవ్రంగా ఖండించిరి ఈ స్వాతంత్ర్య పోరాటంలో నిర్బంధ విధానాన్ని మాని, విద్యార్థుల విజ్ఞాన, మానసిక శక్తుల అభివృద్ధికి సర్వ అవకాశాల నిచ్చి, విద్యార్థుల, ఉపాధ్యాయుల మధ్య సామరస్యాన్ని పెంపొందించుటకు ఉపాధ్యాయులు తోడ్పడాలని కోరిరి.

విషయ నిర్ణయ సభ పూర్తి అయిన తర్వాత 5 వ తారీఖున తమిళంలో చిన్న నాటికలను బహిరంగ సభలో ప్రదర్శించిరి. ఉత్తేజకరమైన గేయాలు, పాటలు పాడిరి. అంతటితో మహాసభ జయప్రదంగా ముగిసింది. మహాసభకు హాజరైన విద్యార్థి ప్రతినిధులు తమపైనున్న కార్యభారాన్ని పూర్తిగా గ్రహించి మహాసభ కార్యక్రమంలో చాల శ్రద్ధగా పాల్గొనిరి. నిర్ణయించుకొనిన కార్యక్రమాన్ని వెంటనే కార్యాచరణలో పెట్టాలనేదీక్షతో నిష్క్రమించిరి.

ప్రజాయుద్ధం

కామ్రేడ్ కంభంపాటి సత్యనారాయణ, ఎం. ఎ.

(బొబ్బిలిపాట వరుస)

జయము జయము మన భారత భూమికి జయము దిగ్విజయము
జయము జయము మన ప్రజాశక్తులకె జయము దిగ్వి జయము

18. అలాంటి రాజ్యం - ఎదురించుటలో - అంతరార్థ మేమి ?
యూరప్ ఎప్పుడు - హిట్లరు చేతిలొ - ఓడిపోయినాదొ
19. నాడే విప్లవ - ప్రతీఘాతమును - నాధుడయ్యినాడు.
ప్రపంచ సా - మ్రాజ్య వాదమును - బంటు అయ్యినాడు.
20. రష్యా లోపల - యుద్ధపు జ్వాలలు - రగులుకొనక పోగా
తన బలమంతా — యుద్ధరంగములొ — తగ్గి పోవుచుండె.
21. సోవియట్ రష్యా — సుఖముగ పెరుగుట — చూచి ఓర్వగలడా ?
ఇతర చోట్లనూ — ఫాసిజముంటే — ఇష్టమున్నవారూ.
22. రష్యా పైనను — యుద్ధము చేస్తే — రారా తన వెంట.
అనుచు దలచియా — హిట్లరాధముడు — అదరిపాటుతోడ
23. రైతు కార్మికుల — రాజ్యము అయినా — రష్యాపై బడియె
అంతట జరిగెను — అద్భుతమొక్కటి — ఆలకింపుడయ్య ॥భళాభళి॥
24. ఇంతకాలమూ — దేని హత్యకై — తంతులు జరిపారొ
నాగుబాముకు — పాలుసుబోసి — నట్టి విధముగాను
25. పిచ్చి హిట్లరును — దేని నణచగా — పెద్దజేసినారొ
అలాంటి కూలీ — రైతు రాజ్యమునె — అందగతామెంచి
26. ప్రజల ఒత్తిడిని — బ్రిటిషు అమెరికా — పాలక వర్గాలు
ప్రజల గుప్పటను — బందీలై ఎటు — పారిపోగ లేక
27. సోవియట్ రష్యా — తోడిసంధికి — సిద్ధం అయ్యారు
ఇన్నినాళ్ళుగా — ప్రపంచప్రజలు — ఏమికోరినారో.
28. దేనికోసమై — విప్లవవాదులు — దీక్షబూనినారొ
అలాంటిస్నేహం — అలాంటిసంధీ — ఆఖరుకొచ్చింది
29. కామ్రేడ్ స్టాలిన్ — నాయకత్వమున — కదనంసాగిందీ
అమెరిక బ్రిటనూ — అణగినప్రజలూ — రష్యాదేశంబు
30. ప్రపంచమందలి — ప్రజానీక మొక — పక్షముగానిలచె
జర్మని ఇటలీ — ఓడినయూరప్ — రెండోపక్షంబూ
31. ఫాసిజానికీ — ప్రజాశక్తులకు — పోరుజరుగుచుండె
ప్రజలందరు — ప్రజాయుద్ధమున — పాల్గొనరారండీ
32. సామ్రాజ్యవాదుల — సహకారంకాదిది — సరిగాచూస్తేను
ప్రజారక్షణకు — బంధముక్తికీ — ప్రజాయుద్ధమండీ ॥జయము॥
33. దొంగదెబ్బకే — సోవియట్ రష్యా — లొంగిపోదుకోరి
కాచుకోర మా — తమాషా చూస్తువు — కదనరంగమందు

వ॥ అని, రోసంతో మీసంతిప్పి, స్టాలిన్ హిట్లరునుసవాలుచేసి తన దేశస్థులను ఏమని హెచ్చరిస్తున్నాడయ్యాఅంటే.

34. రైతుల్లారా — కూలీల్లారా — గ్రక్కునరారండీ
సైనికులారా — నావికులారా — చరచరరాకండీ
35. యువతుల్లారా — యువకుల్లారా — యోధులుమీరంతా
విద్యలనేర్చిన — పెద్దల్లారా - వెంటనెలేవండీ
36. ప్రజాయుద్ధమిది — ధర్మయుద్ధమిది — పరుగునరారండీ
స్వేచ్ఛనుకోరే — వివిధజాతులీ — విప్లవయుద్ధంలో
ఆంగ్లప్రజలునూ — యూరప్ప్రజలూ — అందరు కలిశారు
37. ప్రపంచముక్తికి —పోరాడంగా — బాధ్యతపడినదిరండీ,
చావోబ్రతుకో — వీరవిజయమోతేల్చే — సమరంబండీ
38. రణమున వుండే — శత్రుసైన్యముల — రక్తముద్రాగండీ,
వెనుకనువుంటే — భరింపరానీ — చిక్కులు పెట్టండి.
తిరోగమనమే — తప్పనిదైతే
రైళ్ళు వంతెనలు కూలగద్రోసీ
టెలిగ్రాఫులా — తీగలుతెంపీ
పంటలనన్నీ — మంటలొగలిపీ
గ్రుక్కెడుదాహం — చిక్కగనీక
బావులలోపల — విషమునుజల్లీ
39. గొరిల్లాలుగ — గొప్పవీరులుగ — గుమిగూడండీ
చావోబ్రతుకో — వీరవిజయమోతేల్చే — సమరంబండీ ॥భళాభళి॥

'ముట్టడిలో మాస్కో'

అక్టోబరు మాసం. నిశీధసమయ్యం. ప్రకృతి చిన్నబోయి కళావిహీనంగావుంది. శ్వేతాశ్వం మీద స్వారిచేస్తూ పురాతనమైన ప్రధాననగరం మాస్కో ప్రవేశించినట్లు హిట్లర్ స్వప్నం. మరుక్షణం మాస్కోపై ఆరితేరినసైన్యం 80 డివిజన్లు దొర్లించాడు. సోవియట్ రష్యా ఆయువుపట్టును చుట్టుముట్టి శత్రువలయం నొక్కుకొస్తోంది.

ఐనా మాస్కో అచంచలం. అలల నెదుర్కొంటున్న మహాపర్వతంలాగ నాజీ ఉధృతానికి చలింప లేదు. ఉదయ భానుని మంద కిరణాల్లో గంభీరమైన ప్రశాంతం ప్రతిబింబిస్తోంది క్రెమ్లిన్ భవనం మీద చలువరాళ్ల సూర్యరశ్మికి తళ తళ ప్రకాశిస్తూ విప్లవ శోభను వెదజల్లు తున్నాయి. ఫ్యాక్టరీలరొద సాగింది. పర్యవేక్షణ ముగించుకొని పట్టణం ప్రవేశించాయి గిజ గిజ కొట్టుకుంటూ బెలూన్లు. నగర పరిసరాల్లో రాత్రి శిక్షణ ముగించుకొని పట్టణం ప్రవేశించిన సాయుధ శ్రామిక దళం రాజబాటల్లో నడుస్తూంటే టక్ టక్ మనేధ్వని అప్రశాంతంలో ప్రతిధ్వనిస్తోంది. చేతు గ్రెనేడ్స్ విసరడం, టాంకుల ధ్వంసం చేయడం బెయొనెట్ ఉపయోగించటం నేర్చుకుంటున్నారు నిశాధవేళ. నగర ద్వారం సమీపిస్తున్న యుద్ధరంగానికి ఆయుధపరికరా లుత్పత్తి చేయటాని కాయత్తపడుతున్నారు. అప్పటి కప్పుడే నగరాంతర్భాగాలనుండీ ప్రాకారాలవైపు సాయుధ శకటాలు శరవేగంగా పరుగిడుతున్నాయి. యువకులూ-వృద్ధులూ, గృహిణులూ - నటులూ, ఉపాధ్యాయులూ - విద్యార్థులూ; ఐదిపిల్లలూ-స్త్రీవిదులూ వేలకువేలుగా దుర్గమమైన కందకవృత్తాల నిర్మాణంలో నిమగ్నులై యున్నారు. రక్షణ సన్నాహాలు రాజసంగా సాగి పోతున్నాయి.

1941, నవంబరు 7: ప్రపంచాన్ని పరిపాలించగల వీరుడనని విర్రవీగే హిట్లర్ మాస్కోలోని రెడ్ స్క్వేర్ లో తన పటాలాల్ని పెరేడ్ చేయించదలచిన శుభదినం యిదే. ఆ శుభసమయంలో తన దోపిడిగుంపు ముందు ఏయేపోజులూ, పాళ్ళర్లూవేయాలో అద్దంముందు రిహార్సలుతో పాపం కొంతకాలం నుండే నిద్రాహారాలులేవు. హిట్లర్ పొరపడ్డాడు. తన అంచనాలకు వంచనజరిగింది. ఆసలన్నీ అడియాసలై నవంబరు 7 కింకా నగర ప్రాకారాల బైటనే వుండి పోయాడు.

ఐనా ఆరోజు మాస్కో-రెడ్ స్క్వేర్ లో మిలిటరీ పెరెడ్ మాత్రం జరిగింది. రెడ్ ఆర్మీ దళాలు బారులుతీరి నడుస్తూ అకుంఠిత దేశభక్తి నిప్రకటిస్తూంటే. ప్రధానిస్టాలిన్ తన వేదిక నుండి వారిని పరీక్షిస్తున్నాడు. అచంచల విశ్వాసంతో రెడ్ ఆర్మీనీ సోవియట్ ప్రజలనూ, ఆక్రమిత ప్రాంతాల ప్రజలనూ ఉద్దేశించి ఉపన్యసింపటం ప్రారంభించాడు.

"కామ్రేడ్స్ ! సైనికులారా ! నావికులారా ! సేనాపతులారా! రాజకీయ ప్రచారకులారా! గెరిల్లా వీరులారా ! జర్మను దుండగీడుల దుమ్ముదులిపే ధీరులు మీరేనని మీకై నిరీక్షిస్తోంది ప్రపంచం. పరాజితులై నాజీ పిశాచం వాతబడ్డ యూరప్ ప్రజలు తమనిప విమోచనకై మీపై కొండంత ఆశపెట్టుకున్నారు. ఈ మహత్తరమైన విమోచనాబాధ్యత మీపై బడ్డది. బాధ్యతకు తగిన యోగ్యత ప్రదర్శించండి. మీరు చేస్తూన్న యుద్ధం స్వాతంత్ర్య యుద్ధం, ధర్మయుద్ధం"

మాసం గడిచింది. డిశెంబరు 6 వ తేదీ రెడ్ ఆర్మీ దళాలు పశ్చిమ దిక్కున శత్రుశ్రేణుల భేదించి తిరుగు దాడులు సాగిస్తున్నాయి. ఈ తిరుగుదాడి క్రమంగా యితర ముఖాలకు గూడా వ్యాపిస్తోంది.

అదనపు దళాలు అపారంగా పశ్చిమ దిశ పోతున్నాయి. సాయుధ శకటాల మద్దతుతో కాల్బల దళాలు తీవ్ర దాడులు సాగిస్తున్నాయి. రెడ్ ఆర్మీ సైనికులు దట్టమైన మంచును భేదించుకుపోతూ కందకాలనుండీ, శిబిరాలనుండి శత్రు సైనికుల తరిమి కొడుతున్నారు. ఉక్కు పర్వతాల్లాగా మారణ యంత్రాలు మదించిన శత్రువుపై విరుచుకు పడుతున్నాయి. గొప్ప గొప్ప టాంకు దళాలూ మంచునంతా మేఘాల్లాగా విరజిమ్ముతూ ఫెళ ఫెళ మంటూ పైబడుతున్నాయి. విమానాలు గర్జిస్తూ పలాయనమౌతున్న ఫాసిస్టు పటాలాలపై భయంకరమైన బాంబులు వెదజల్లుతున్నాయి. ఆశ్విక దళాలు శత్రువును వెన్నంటి వేటాడుతూ, చీకాకు పరుస్తున్నాయి. "అజేయమైన" అక్షరాజ్య సైన్యాలు ఆయుధాలు, ఆహార పదార్థాలు విడిచి వెన్నిచ్చి పారిపోతున్నాయి. వారు తిరోగమిస్తున్న మార్గం సాయుధ శకటాల శిధిలాలతో నిండిపోతోంది.

ఈ సైన్యాలే నగరంవైపు తోక జాడిస్తూ పురోగమించి యెంతో కాలం కాలేదు. ఇప్పుడు రోడ్లపైనా, రాజబాటలపైనా పీనుగలై పడి వున్నారు. పట్టణాలూ, పల్లెలూ, పొలాలూ నాజీ శవాలతో నిండిపోతున్నాయి. కందకాల నిండా కళేబరాలే.

పాపం! స్నానం లేదు. నిద్రలేదు. తిండీ తిప్పలు లేవు. చినిగి, (మిగతా 3 వ పేజీలో)

వ॥ అంత ఆరునెలలుగా రష్యనుసైన్యాలు ప్రపంచాన్నంతా ఆశ్చర్యంలోముంచేటట్లు అహోరాత్రాలు యుద్ధంచేసి.

40. అమెరికాయును — ఆంగ్లదేశమూ — అటురష్యాకు
తోచినసాయం — చేయుచుండగా — సోవియట్సైన్యాలు
జర్మనుసేనల — నశింపజేయుచు
జర్మనుటాంకుల — ధ్వంసంచేయుచు
విమానాలనే — కూల్చివేయుచు
ఫిరంగులనే — పేల్చివేయుచు
చరిత్రఎరుగని — శౌర్యంజూపుతు
కనివినిఎరుగని — ధైర్యంజూపుతు
41. జర్మనురాక్షసి — జయించకుండా — జాగ్రతపడెనండీ
ప్రజారాజ్యమగు —సోవియట్ రష్యా — ప్రజాబలముతోడ ॥జయము॥

(యింకావుంది)

యువజనోద్యమం

ద్వితీయ బాపట్ల తాలూకా యువజన మహాసభ

పై మహాసభ జూన్ 11,12 తేదీలలో పాలపర్రులో జరిగింది. కామ్రేడ్ మాదల వీర భద్రరావుగారు అధ్యక్షత వహించారు. 26 గ్రామాలనుండి130 ప్రతినిధులు వచ్చారు.

చెడుగుడు, బాడ్మింటన్, మొదలైన, ఆటల పోటీలు జరుపబడ్డాయి. 1000 మంది ఆటలు చూడ డానికి వచ్చారు. అందులో 200 మంది స్త్రీ లున్నారు.

21 వ తేదీ రాత్రి వాగ్వాద పోటీలు జరిగాయి (1) జపాన్‌ను ఎలా ప్రతిఘటించాలి (2) యువజన సంఘాల ఆవశ్యకత (3) కుల. మత భేదాల వలని నష్టాలు మొదలైన విషయాలపై చర్చలు జరిగాయి. దీని తరువాత చిత్ర విచిత్ర వేషాలతో ఫాసిస్టు వ్యతిరేకగీతాలు పాడబడినాయి.

ఈ మహాసభ పెండాలు లోనే వైజ్ఞానిక మహాసభ జరిగింది. యం. రాధాకృష్ణగారు అధ్యక్షత వహించారు. సభలో 300 పురుషులు, 400 మంది స్త్రీలు పాల్గొన్నారు.

నర్సారావుపేట ప్రధమ యువజన మహాసభ

పై మహాసభ జూన్ 18, 19 తేదీలలో నర్సారావు పేటలో జరిగింది. మాదల వీరభద్రరావుగారు అధ్యక్షత వహించారు. 32 మంది ప్రతినిధులు వచ్చారు.

ప్రస్తుత ప్రజా యుద్ధంలో యువకుల కర్తవ్యాన్ని గురించి, జాతీయైక్యత కావాలనీ, ఫాసిస్టు వ్యతిరేకులైన రాజకీయ ఖైదీలను, డిటిన్యూలను అందరిని విడిచిపెట్టాలనీ, ప్రజా రక్షణ దళాలు ఏర్పరచాలని తీర్మానాలు చేయబడ్డాయి.

19 వ తేదీ వైజ్ఞానిక మహాసభ జరిగింది. చదలవాడ పిచ్చయ్యగారు అధ్యక్షులు. యం. రాధాకృష్ణగారు సభను ప్రారంభించారు.

గుంటూరుజిల్లా యువజన సంఘం

పై సంఘ కార్య నిర్వాహక వర్గం ది 4-7-42 తేదీని గుంటూరులో సమావేశం జరిగింది. ఫాసిస్టు వ్యతిరేకులైన డిటిన్యూలను యింకా కొంతమందిని విడుదల చేయకపోవుటను నిరసిస్తూ, వారిని వెంటనే విడుదల చేయాలని కోరుతూ, దేశాన్నంతటనీ రక్షణకు సమాయత్తపర్చడానికి జాతీయైక్యత అవసరాన్ని గూర్చి తీర్మానాలు చేయబడ్డాయి.

కృష్ణాజిల్లా యువజన సంఘం

పై సంఘ కార్యనిర్వాహకవర్గం గుడివాడలో వి. వి. దాస్‌గారి అధ్యక్షతను జరిగింది.

విజ్ఞానాభివృద్ధి గావించుటకు ఆఫీసులో లైబ్రరీని స్థాపించాలని, తాలింఖానాలు ఏర్పరచాలని, హెచ్చు ధరలను ప్రభుత్వం కంట్రోలు చేయాలని, తూర్పు గోదావరి జిల్లా ప్రజారక్షణ శిబిరంలో

ఆంధ్ర పేపరు మిల్లు కార్మికుల కష్టాలు

రాజమండ్రి ఆంధ్ర పేపరు మిల్లు కంపెనీలో తగాదాలు బయలుదేరి సుమారు 15 మాసాలు కావస్తూంది. ఇంత వరకు ఆ తగాదాలు పరిష్కారం కాలేదు. ఎప్పటికి అవుతాయో తెలియదు. మిల్లు మూసివేసిన నాటి నుండి 500 మంది అనుభవజ్ఞులైన కార్మికులు వారి కుటుంబాలు నిరుద్యోగముతో, ఆకలితో మాడిపోతున్నారు. ఈ కష్టాలను మిల్లు యజమానులుగాని, ముఖ్యంగా ప్రభుత్వం గాని గమనించలేదు. ఇది చాల విచారకరమైన విషయం.

కార్మికుల తరఫున టి. వెంకోజీరావు, పి. నాగయ్య చౌదరి, సి. ఎ. రెడ్డి, హిందూ పత్రిక సంపాదకులైన కె. శ్రీనివాసన్, దేవత సుబ్బారావు గార్లను ప్రభుత్వం వద్దకు రాయబారం కూడ పంపాలని తీర్మానించారు. ప్రభుత్వం వారికింత వరకు అట్టి అవకాశా న్నివ్వలేదు. కార్మికుల ఈ దుస్థితిని తొలగించడానికి ప్రభుత్వం ఇప్పుడైనా పూనుకోవాలి.

కాగితం కరవుతో పత్రికలు, పుస్తకాలవారు అవస్థలు పడుతుండగా, మద్రాసు రాజధాని కంతకి ఒకటే అయిన రాజమండ్రి పేపరు మిల్లును వాటాదార్లు తగాదాలుపడి మూసివేయడం, ప్రభుత్వం మూకీభావం వహించడం అన్యాయం. అందుచే రాష్ట్ర ప్రజానాయకులు, ప్రభుత్వాధికారులు వెంటనే పూనుకొని, ఈ పేపరు మిల్లు పనిచేసేటట్లు చేసి కార్మికుల ఆకలి మంటలను చల్లార్చెదరని కోరుచున్నాను.

యం. శ్రీ కృష్ణమూర్తి,
సహాయ కార్యదర్శి.
ఆంధ్ర పేపరుమిల్లు కార్మిక సంఘం.

హోమ్‌గార్డు డ్రిల్లును ప్రభుత్వ నిషేధించుటను ఖండిస్తూను తీర్మానాలు గావించబడ్డాయి. రాజగోపాలరావుగారు కార్యవర్గ సభ్యత్వాని కిచ్చిన రాజీనామాను అంగీకరించారు.

నాయుడుపేట యువజన సంఘం

ది 7-7-42 తేదీని నాయుడుపేట యువజన సంఘ సాధారణ సభ్యులు ఎ. సుందరరాజన్‌గారి అధ్యక్షతను సమావేశమై టి. యస్. గణపతిగారిని అధ్యక్షులుగను చెరువు శ్రీనివాసులుని కార్యదర్శిగను మరి 9 గురిని కార్యవర్గ సభ్యులను ఎన్నుకొనిరి.

(1) ప్రభుత్వంవారు కొంతమంది డిటిన్యూలను వదలి కొందరిని వదలకుండడం విచారకరము. గాన వారిని తక్షణం వదలిపెట్టుతూ" ఫాసిస్టు వ్యతిరేకుల మీద నుండు వారంట్లు రద్దుచేయాలని యీ సభవారు కోరుచున్నారు.

(2) నెల్లూరు జిల్లా యువజన మహాసభ నాయుడుపేటలో జరుపుటకు తీర్మానించిరి.

చెరువు శ్రీనివాసులు,
కార్యదర్శి.

అధికధరల కంట్రోలు

బెజవాడ యువజనసంఘ కృషి

యుద్ధము ప్రారంభము అయింది మొదలు వ్యాపారస్తులు క్షణక్షణానికి వస్తువుల ధరలు విపరీతంగా పెంచి పౌర జీవనాన్ని దుర్భరం చేస్తూ వచ్చారు. సామాన్య ప్రజలలో అసంతృప్తి హెచ్చు కావడం మొదలుపెట్టింది. గత జనవరి నెలలో బెజవాడలో పరిస్థితులు మితిమించిపోయాయి. అప్పుడు ఈ ప్రజా అసంతృప్తిని ఒక సంఘటిత రూపమిచ్చి కార్యక్రమం యిచ్చే నాయకత్వం లేకపోవడంచేత ఒక లూటీకూడా జరిగింది. ఈ అరాచకపు ధోరణులను జూచి యువజన సంఘం వూరుకోలేకపోయింది. వెంటనే తన కర్తవ్యాన్ని నిర్ణయించుకొని కార్యాచరణకు పూనుకుంది.

ఈ అధిక లాభాలను అరికట్టడానికి బహిరంగ సభలు, వీధి మీటింగులు, వూరేగింపులు, మాస్ పిటిషన్లు ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, ఆందోళన గావించాలని నిశ్చయించుకున్నారు. 10—6—42 తేదీని లూటీలవల్ల కలిగే నష్టాలను తెలియజేస్తూ, సరియైన కార్యక్రమాన్ని సూచిస్తూ ఒక కరపత్రం ప్రకటించి, బహిరంగ సభను యేర్పాటు చేశారు. సభకు 400 మంది వచ్చారు. తరువాత ప్రతి వార్డులోను, ప్రతి పేటలోను మీటింగులు పెట్టబడ్డాయి. ప్రతి మీటింగులోను పిటిషన్లపై పట్టణవాసుల సంతకాలు తీసుకోబడ్డాయి. మొత్తం 10 వేల సంతకాలు తీసుకోబడ్డాయి. ప్రభుత్వం అధిక లాభాలను కంట్రోలు చేస్తామని ప్రకటించికూడా వెంటనే ఆచరణలో పెట్టక కాలయాపన చేస్తూవుండుట తగదని, ప్రజలలోని అసంతృప్తిని గురించి తెలియజేస్తూ మరో కరపత్రం ప్రకటించారు. దానిమీద టౌన్ సబ్ యిన్‌స్పెక్టరుగారు యువజన సంఘం వారిని పిలిపించి, "మీరు ఈ ఆందోళన చేస్తున్నారు. ఈమాటు లూటీ జరిగితే కాల్పులు జరుగుతాయి. జాగ్రత" అని యేమేమో బెదిరించారు. వారు పరిస్థితులను యువజన సంఘం యే ఆశయంతో పనిచేస్తున్నదీ తెలుసుకోలేక పోయారు. ఆ తరవాత యువజన సంఘ ప్రతినిధులు సర్కిల్ ఇన్‌స్పెక్టరు, డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు గార్ల వద్దకు పోయి ఈ సంగతులన్నీ చెప్పారు. వారు శ్రద్ధగానే విన్నారు. ఇది అయిన తరువాత 28—6—42 తేదీని మరల యింకొక కరపత్రం ప్రకటించి గాంధీపార్కులో బహిరంగ సభ యేర్పాటు చేసింది యువజన సంఘం. ఈమారు సభకు వెయ్యి మందికి పైగా ప్రజలు హాజరయ్యారు. "వీళ్ళంతా కుర్రాళ్ళు, వీళ్ళకేం తెలుసు" అని యెవరో ఒక కాంగ్రెసు రీయాక్షనరీ అన్నాడు. ప్రజలా యనను గేలి చేసి మళ్లీ నోరెత్తకుండా కూర్చోపెట్టారు. జిల్లా కలెక్టరుకు వ్రాసిన పిటిషను సభలో చదివి వినిపించబడింది. ఇంతలో జిల్లా పోలీసు సూపరింటెండెంటు నుండి, యువజన సంఘ ప్రతినిధులకు పిలుపువచ్చింది. ధరలకంట్రోలు పట్టీనిగురించి మాట్లాడటానికి పిలిపించారనుకున్నారు. దానికి విరుద్ధంగా వారు, తహసిల్‌దారు వగైరా అధికారులందరి వద్దకు తీసుకొని వెళ్ళి, దోపిడిని ప్రోత్సహిస్తున్నారని యువజన సంఘాన్ని బెదిరిస్తూ ప్రసంగించారు. అధికార్లు ప్రజలలో ప్రబలివున్న అసంతృప్తిని, ఆవేదనను గ్రహించలేక, ఇట్టి ప్రవర్తన చూపడం ప్రజలను రెచ్చగొట్టడమే అవుతుంది. కాని యువజన సంఘం భయపడలేదు. తన కర్తవ్యాన్ని కొనసాగించ దలచుకుంది. పూర్తి అయిన 10 వేల సంతకాల పిటిషన్లను అధికారులకు పంపింది. ఎట్టకేలకు జీవితావసర సరకుల ధరలను నిర్ణయిస్తూ, ఆధరలు జూలై 6 వ తేదీ నుండి అమలులోకి వస్తాయని తహసిల్‌దారుగారు ప్రకటించారు. కాని ఇంతవరకు అది అమలు జరగడంలేదు. ప్రభుత్వాధికారులు అది అమలు జరపడానికి కూడ పూనుకోలేదు. ఆచరణలో పెట్టని ప్రకటనలు ప్రజలు నమ్మరు. ఇది అమలు జరిగేవరకు యువజన సంఘం తన కార్యక్రమం సాగించుతూనే వుంటుంది. సాగించుకొందికూడ.

ఏలూరు మునిసిపల్ కార్మికుల యిబ్బందులు

ఈపట్టణమున మునిసిపల్ వర్కర్సు సుమారు 200 మంది వున్నారు. వీరంతా కొన్ని సంవత్సరాల నుండి అనేక బాధలు పడుతున్నారు. వారి ముఖ్యఇబ్బందులివి.

(1) న్యాయప్రకారంగా యేర్పడిన సంఘాన్ని ఒప్పుకోకుండా సంఘ ప్రతినిధులు వెళ్ళినపుడు, అనేక విధాలుగా అవమానిస్తున్నారు.

(2) మెమోరాండమునకు సంతృప్తికరమైన జవాబు యివ్వకుండా, వాగ్దానం చేసిన కోరికలైనను అమలు చేయడం లేదు.

(3) రూల్సు ప్రకారం సెలవులు యివ్వక, వర్కర్సుచేత అధికంగా పని చేయిస్తూ తగినంతమంది స్టాఫును వేయకుండా వున్నారు.

(4) సీనియారిటీని యేమాత్రము అమలు చేయకుండా క్రొత్తగా వచ్చిన వారికి పనులు ఇస్తూ వారిని సంఘంపైపురికొల్పుతూ సంఘాన్ని నాశనంచేయ పూనుకున్నారు.

(5) ఏప్రియల్‌నెలనుండి 11 మంది నైటుసాయిల్ బండ్ల పనివాళ్ళను, 19 మంది ఇతర పనివారిని తగ్గించి యానాధులను ఆయుధాలతో పురికొల్పి 7 రోజుల సమ్మెకు కారకులైనారు. సమ్మె పరిష్కారమైనప్పటికి, చేసిన వాగ్దానములను అమలు చేయక 11 మందిని చేర్చుకోలేదు. 19 గురికి సమ్మెరోజుల జీతాలు యివ్వలేదు. రెండు నెలల అడ్వాన్సులు యివ్వలేదు. సీనియారిటీని అమలు చేయడంలేదు.

ఇదిగాక చీటికి మాటికి క్రింది అధికారులు వర్కర్సును పెట్టు యిబ్బందులకు లెక్కలేదు.

ఎ. వి. సుబ్బారావు,
కార్యదర్శి.

యుద్ధ పర్యాలోకనం

"యుద్ధం ప్రారంభించిన మొదటి దినం లాగానే నేడు కూడ సోవియట్ ప్రభుత్వానికీ ప్రజలకూ జీవన్మరణ సమస్యయే." అంటూ ప్రవదా పత్రిక కొన్ని దినాలక్రిందట వ్రాసింది దీనినిబట్టి రష్యన్ రంగం ఎంత భయంకర మైనదో ఊహించుకోవచ్చు.

మాస్కో-రోస్టావ్ రైలుమార్గాన్ని ఛేదించడానికి జర్మన్లు విశ్వప్రయత్నం చేస్తున్నారు. ఇందుకే 'వొరొనెజ్' వద్ద ఘోరయుద్ధం జరుగుతోంది. ఈ రైలు మార్గంలోనేవున్న రొస్సోష్, కాంటెమిరోవ్కా, లిసిచాన్స్కు అనుపట్టణాలను సోవియట్ సైన్యాలు ఖాళీచేయవలసి వచ్చింది. వర్నెజ్కు ఆగ్నేయంగానున్న స్టారి యోస్కోల్ ను ఇదివరకే రష్యన్లు ఖాళీచేశారు. జులై 7 వ తేదీననే పట్టుకొన్నామని జర్మన్లు ప్రకటించిన వొరొనెజ్ ఇంకా జర్మన్ల స్వాధీనం కాలేదు. వొరొనెజ్ ప్రాంతాలనే యుద్ధం జరుగుచున్నది. 200 మైళ్ళలోపల తన విమాన టాంకుబలాన్నంతా కేంద్రీకరించి అధిక సంఖ్యాబలంతో చొచ్చుకు పోవాలని హిట్లర్ ప్రయత్నం చేస్తున్నాడు. కొద్దిదినాలలో అధిక ప్రదేశానికి చొచ్చుకు పోగల్గినా, జర్మన్ల ఎత్తు ఇంకా జయంపొందలేదు. ఉత్తరాన మాస్కో రంగంలోని జనరల్ జుఖావ్ సైన్యాలతోను, మధ్యరంగంలోని సైన్యాలతోను, దక్షిణానవున్న టిమొషెంకో సైన్యాలను ఛేదించాలనే ప్రయత్నం ఇంతవరకు ఫలించలేదు.

"ఇప్పుడు జరుగుచున్న పోరాటంలో లాగ, ఎన్నడూ జర్మను టాంకు డివిజను ఇంతటి దృఢమైన ప్రతిఘటనను ఎదుర్కొన లేదు" అని 'ఇజ్వెస్టియా' (సోవియట్) పత్రిక వ్రాసింది. అలాగే ఇప్పటి యుద్ధంలో జర్మన్లుపయోగించిన టాంకులలో 3 వ వంతు నాశనమయినట్లు వార్త. ఒక్క టాంకులనేగాక విమాన బలాన్ని కూడ ఇచ్చట జర్మన్లుపయోగిస్తున్నారు. మొట్ట మొదట 50 లేక 60 విమానాలతో (కుర్స్క, ఖార్కొవ్ ప్రదేశాలలో) ప్రారంభించిన జర్మన్లు ఇపుడు 5 లేక 6 వందల విమానాలను ఉపయోగించుతున్నారు. దాదాపు పదిలక్షలమంది ఈ రంగంలో యుద్ధం చేస్తున్నారు.

డాన్‌నదికి ఉత్తరాన వొరొనెజ్ ప్రాంతాల జరిగే యుద్ధంలో ఒకానొక చోట జర్మన్లు వెనుదిరగవలసి వచ్చింది. అయినా మొత్తంమీద జర్మన్ల ఒత్తిడి తీవ్రంగావుంది. "డాన్‌నది వెనుభాగానికి సర్వస్వమూ ఒడ్డి శత్రువును త్రోసివేయాలి" అని ప్రవదా పత్రిక వ్రాసింది. అంటే జర్మన్లకు ఇచట, సోవియట్ సైన్యాలిచ్చే ప్రతిఘటనా స్వరూపం మనకు తెలుస్తోంది.

రోస్టావ్ వద్ద ఒకసారి లేచిన యుద్ధ జ్వాలలు పెంపొందలేదు. కాలినిన్ రంగంలో పదిరోజులకు పైగా తీవ్ర యుద్ధం జరుగుచున్నది. జర్మన్లు తీవ్రమైన పట్టుదలతో సోవియట్ శ్రేణులను ఛేదించాలని ప్రయత్నించారు కాని, సోవియట్ ఎదురుదాడులు దానిని ఆపివేశాయి. కొన్నిచోట్ల చొచ్చుకుపోయిన జర్మన్లను సోవియట్ సైన్యాలు నాశనం చేస్తున్నాయి. ఫిన్లండులో కరేలియన్ ఇస్తమస్‌పై గూడ సోవియట్ దాడి సాగించిందని వార్త.

ఇలా ఇతర రంగాలలో యుద్ధం జరుగుచున్నా ప్రధాన పోరాటం డాన్‌నదీ తీరాననే జరుగుచున్నది.

వొరొనెజ్ ఆక్రమణయే జరిగితే మాస్కో-ఓరెల్-ఖార్కొవ్ జంక్షన్ జర్మన్ల చేతిలో పడుతుంది. జర్మన్లు ఎడమ పార్శ్వంద్వారా టిమొషెంకో సైన్యాలను చుట్టుముట్ట ప్రయత్నించవచ్చు. కుప్యాన్స్కుకు సూటిగా తూర్పుగానున్న బొగుచార్ వద్ద తీవ్రయుద్ధం జరుగుతున్నదంటే, జర్మన్లు డాన్‌నదీ గర్భంలోని టిమొషెంకో సైన్యాలను కాకాసియా రక్షణ నుండి విడదీయ ప్రయత్నించుచున్నారని కూడా భావించవచ్చు. కెర్చ్ జలసంధిమీదుగా రోస్టావ్ మీదుగా రోస్టావ్ మీదకు జర్మను సైన్యాలను పంపే అవకాశం వున్నది. నల్ల సముద్రంలోని కొన్ని రేవులు సోవియట్ నౌకా దళానికి ఉండడం వలన ఇది కొంత కష్టసాధ్యమైన పని అవుతుంది.

హిట్లర్ వసంతకాలపుదాడి ఫలించకపోయినా, వేసవిదాడి ప్రారంభమయింది. ఒక ప్రక్క కాకాసస్‌ను మరో ప్రక్క సూయజ్‌ను పట్టుకొనడానికి, హిట్లర్ అదకత్తెర వ్యూహంలో, రష్యాలోను లిబియాలోను ప్రాథమిక విజయాలు సాధించాడు.

ఈజిప్టు రంగంలో యుద్ధం స్తబ్ధత వహించింది. ఎల్ఎలామీన్‌కు పశ్చిమంగా ఉత్తరంగా దక్షిణంగా స్థానిక పోరాటాలు చిన్నవి జరిగాయి. మిత్రమండలి సైన్యాలు 5 మైళ్ళు పశ్చిమంగా చొచ్చుకుపోయినవి. రోమెల్‌కు మళ్లా ఆయుధసంపత్తి వస్తున్నదని వార్త. మొత్తంమీద ఈ రంగంలో చెప్పదగిన విశేషాలులేవు.

సోవియట్ యుద్ధరంగంలో ఎన్నో నష్టాలకు పాల్పడుతున్నా, హిట్లరింత తొందర ఎందుకు పడుతున్నాడు? సోవియట్ యుద్ధ వార్తలు" అను పత్రికలో కల్నల్ 'గాద్రిలోవ్' ఇలా వ్రాస్తున్నాడు.

"హిట్లరును రెండు భయాలు వేధించుతున్నాయి. ఒకటి, యూరపులో రెండవ రంగం ప్రారంభించుతారని, రెండవది, మళ్లీ చలికాలం దాక ఈజిప్టులోను, సోవియట్‌లోను జర్మన్ల ఒత్తిడి తగ్గించాలంటే రెండవరంగం అవసరం. కొన్ని నష్టాలకు భరించి అయినా యూరపులో రెండవరంగం ప్రారంభించాలి. మిత్రమండలి బలాన్నంతా ఊరికే కూర్చోబెట్టకుండా వివిధరంగాలలో పనిచేయించాలని, ఒకరంగంలో జరిగే యుద్ధ ప్రభావం మరోరంగంపై బడుతుందనీ, అనే అభిప్రాయం సోవియట్ వెలిబుచ్చుచున్నారు. పురోగామి శక్తులన్నీ యూరప్ లో రెండవ రంగానికై ఒత్తిడి తెస్తున్నాయి. ఆస్ట్రేలియా పత్రిక 'సిడ్నీమార్నింగ్ హెరాల్డు' పత్రికకూడ ఈ విషయమై ఇలావ్రాసింది.

"రష్యానిలిచినపుడే భూభాగం మీద జర్మనీని ఓడించగలం. రెండవరంగం ప్రారంభింప వలసితే వెంటనే ప్రారంభించాలి." కార్మికపక్షానికి చెందిన పార్లమెంటుసభ్యుడు ఇలా అన్నాడు. "రెండవ రంగం కల్పింపలేమని అధైర్యపడేవాడు విజయానికి అనర్హుడు."

ఇటు మధ్యప్రాచ్యాన్ని సూయజ్‌ను అలగ్జాండ్రియాలను జయించిన హిట్లరు సైన్యాలు ఇండియా సముద్రతీరాననో లేక పర్షియా అఖాతంలోనో జపాను నౌకాదళంతో కలవాలని ఫేస్టురాజ్యాల వ్యూహ. ఈ వ్యూహ ఫలించడానికి జర్మనీ సోవియటు, ఈజిప్టు రంగాలలో చేసే ప్రయత్నాలను తెలిపాం. ఇక జపాను ప్రయత్నాలను చూద్దాం. మిత్రమండలి తిరుగుదాడులు సాగించే వేదిక ఇండియా యని తెలుసు. అందుచే తూర్పు ఆసియాలలోని తన విజయాలను స్థిరపరచుకోవాలంటే ఇండియాపై దాడి ఎపుడో ఒకప్పుడు జరిపితీరాలి. ఇంతేగాక సోవియట్‌రష్యాను 'రద్దుచేయాలని' ప్రయత్నం చేయాలన్నా లేక దిగ్బంధం చేయడానికి ప్రయత్నించాలన్నా జపాను సైబీరియాపై బడాలి. అక్షరాజ్యాలు మనలను బానిసలను చేసేప్రయత్నం రెండు రకాలుగా నిరోధించబడుతుంది. ఒకటి సోవియటు కాకాసియాను రక్షిస్తూ ఫాసిస్టు దుండగీండ్రను పశ్చిమాన అరికట్టుతున్నది. అక్కడ ప్రతిఘటన సాగినన్నాళ్ళు ఈజిప్టులో విజయం లభించినా ఇండియాపైవుకు చొచ్చుకరావడంఅనేది కష్టసాధ్యం. తూర్పున, చైనా తీవ్రప్రతిఘటన మన తూర్పుభాగాన్ని రక్షించుతున్నది.

ఆ ప్రతిఘటన ఈ వారం కొన్నిచోట్ల ఫలప్రదమైంది. నాంచంగ్ తిరిగి చైనావారి స్వాధీనం అయింది. కియాంగ్సి, హూపే, ఫ్యూకిన్ రాష్ట్రాలలో జపానును తరుమగొడుతున్నారు. ఇలా ప్రతిఘటించుతూ నేడు చైనా మనకు సహాయం గావించుతున్నది. జంగ్-కై-షేక్ 5 వ యుద్ధవార్షికోత్సవ సందర్భంలో ఇలా అన్నాడు.

"తూర్పు ఖండంలో ముఖ్య యుద్ధబాధ్యతను చైనా భరించుతుంది." అలా అని చైనాకు కావలసిన సహాయాన్ని ఇవ్వకుండా కూర్చోమనిగాదు. ఇదివరకు "రష్యన్ల సహాయంతో లక్షలకొలది జపానీలను పసిఫిక్‌లో చైనా నిల బెట్టింది." అని లార్డు మార్లే అంగీకరించాడు. జంగ్ కై షేక్ హెచ్చరించినట్లు "కొద్ది నెలలపాటు తీవ్ర అపజయాలను కూడా ఎదుర్కొనవలసి వుంటుంది." చైనాకు సహాయం చేయాలంటే స్వతంత్ర భారత దేశం అవసరం ఇండియాకు స్వాతంత్ర్యం ఇమ్మని ఆందోళన బ్రిటిషు ప్రజలలో జరుగుతుంది. ఉదాహరణకు బ్రిటిషు కమ్యూనిష్టు నాయకుడు పామీదత్తు "ఇండియాకు స్వాతంత్రం ఈయడం యుద్ధయత్నాలను సఫలం చేసికోడం." అని అన్నాడు అలాఅని ఏ బ్రిటిషు ప్రజలో ఏ అమెరికా ఒత్తిడియో మనకు స్వరాజ్యం తెస్తుందని కూర్చోరాదు. ప్రభుత్వ వైఖరి మారేదాకా కన్నెట్టుకొని చేతులు ముడుచుకు కూర్చోరాదు. మనమే చొరవచేసికోవాలి. మన పార్టీలను ఐక్యపరచి మన మాతృభూమిని రక్షించుకోడానికి యునైటెడ్ నేషన్సు ప్రజలతోపాటు ఫేసిస్టు దురాక్రమణనుప్రతిఘటించడానికి ప్రజలను సమీకరించాలి. అట్టి విధంగా మాత్రమే మన ప్రియ మాతృభూమిని రక్షించుకొనుటే గాక చైనా, రష్యాలను రక్షించగల్గుతాము. ఆవిధంగానే స్వతంత్ర ప్రపంచంలో స్వతంత్ర భారత్‌ను నిర్మింప గల్గుతాము. 14-7-42

ఆఫీసు మార్పు

ఆంధ్రరాష్ట్ర విద్యార్థిసంఘ కార్యాలయం బెజవాడ నుండి గుంటూరు కొత్తపేట (పోస్టు ఆఫీసు దగ్గర) కు మార్చబడింది.

Edited and Published by Katragadda Rajagopala Rao and Printed by The Popular Printers, Bezwada

END OF ISSUE